దళితులు లక్ష్యంగా..
జగన్ దాడులు

హోం మంత్రి అనిత ధ్వజం



తణుకులో కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు

తణుకు, మే 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడిన ఘనత జగన్‌కు దక్కుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తణుకు నియోజకర్గంలో మంగళవారం పర్యటించిన ఆమె మాట్లాడుతూ దళితులకు చెందాల్సిన పథకాలను జగన్ పాలనలో నిర్వీర్యం చేశారన్నారు. డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై చిత్ర హింసలకు గురి చేశారని, ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారని, ఇసుక కుంభకోణంపై ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడిని సాక్షాత్తు పోలీసు స్టేషన్‌లో కూర్చో పెట్టి శిరోముండనం చేశారని గుర్తు చేశారు. దళితులనే లక్ష్యంగా చేసుకొని అరాచకాలు చేశారని ఆమె దుయ్యబట్టారు.

టీడీఆర్ కుంభకోణంలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజల నుంచి చీత్కారాలు ఎదుర్కొన్నారని ఎద్దేవా చేసారు. స్వేచ్ఛ, సమానత్వం చూపించడానికి తానే ఒక మార్గదర్శిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి స్థాయిలో సామాన్యురాలి ఇంటికి వచ్చి అతిథ్యం స్వీకరించారని గుర్తు చేశారు. తనలాంటి సామాన్య ఉపాధ్యాయురాలు అసెంబ్లీకి వెళ్లిందంటే ఆనాడు బాబా సాహెబ్ అంబేడ్కర్ పెట్టిన భిక్షగా భావించాలన్నారు. దళిత వర్గానికి రెండు కళ్లు అంబేడ్కర్, బాబు జగ్జీవన్ అన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్ విగ్రహాలు దళితవాడల్లో ఒకేచోట ఏర్పాటు చేయడం దళితుల మధ్య ఐక్యతకు నిదర్శనం అన్నారు. వారి అడుగు జాడల్లో వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వంలో దళితుల పథకాలకు తిలోదకాలు ఇస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కే దక్కుతుందన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ గంజాయిపై ఉక్కుపాదం మోపిన ఘనత మంత్రి అనితకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లిన ప్రజల చూపిస్తున్న ఆదరణ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శమన్నారు. గత ఏడాది మే 13న జరిగిన ఎన్నికల్లో 164 స్థానాల్లో గెలిపించిన ప్రజలు కూటమికి అధికారం అప్పజెప్పారని పేర్కొన్నారు. టీడీపీ కుంచు కోట ఇల్లింద్రపర్రు అన్నారు. ముందుగా టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి అనితకు పోలీసులు గౌరవ వందనంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పిల్లర్ల దశలోనే నిలిచిన ఆక్వా విశ్వవిద్యాలయ భవన నిర్మాణం

హాక్వా విశ్వవిద్యాలయం

గోదావరి జిల్లాలు దేశంలోనే ఆక్వా ఉత్పత్తుల్లో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆక్వా సంబంధిత కోర్సులు అందించడానికి ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హామీ ఇచ్చారు. తర్వాత ప్రభుత్వం మారడంతో వైసీపీ పాలనలో మొక్కుబడి చర్యలు తీసుకున్నారు. నరసాపురంలో ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినా భవనం, కార్యాలయాలు లేవు. తరగతి గదులు, ప్రయోగశాల, లైబ్రరీ ఏర్పాటు చేయలేదు. ఎన్నికల ముందు ఏడాది హడావుడిగా ప్రవేశాలు నిర్వహించి విద్యార్థులను గాలికొదిలేశారు.

- తుఫాను భవనంలో తరగతులు
- ఉండి కేవీకేలో ప్రయోగాలు
- ల్యాబ్‌లు లేవు... లైబ్రరీ లేదు..
- గాలికొదిలేసిన గత ప్రభుత్వం
- విద్యార్థులకు తప్పని తిప్పలు

ప్రభుత్వ భవనం లేదు.. అద్దెకు ఎవరూ ఇవ్వరు!

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

పేరుకే విశ్వవిద్యాలయం.. కనీసం తరగతులు నిర్వహించే పరిస్థితి లేదు. భవనాలు, కార్యాలయం, తరగతి గదులే కాదు.. ఆక్వా విద్యకు కీలకమైన ప్రయోగశాలల ఆచూకీ కూడా లేదు. పిల్ల పెంపకం నుంచి, చేప, రొయ్యల సాగు, వ్యాధుల నిర్ధారణ, నివారణ వంటి చర్యలకు ప్రయోగాత్మక బోధన చేపట్టాలి. కానీ విద్యార్థులు తరగతి గదులకే పరిమితమవుతున్నారు. తుఫాను భవనంలో ఉన్న చిన్న చిన్న ల్యాబ్‌లనే వినియోగించుకుంటున్నారు. పది రోజుల పాటు ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో మత్స్య పరిశోధన స్థానాలను సందర్శిస్తున్నారు. పది రోజుల కోసం విద్యార్థులకు ఉచిత బస్సును ఏర్పాటు చేస్తున్నారు. వాస్తవానికి ఆక్వా విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బస్సును సమకూర్చాలి. అవసరమైనప్పుడు విద్యార్థులు మత్స్య పరిశోధనా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే నాణ్యమైన విద్యతో నిపుణులుగా విద్యార్థులు బయటకు వస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు నరసాపురం కళాశాలలో ప్రవేశాలు కల్పించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియడంతో వేసవి సెలవుల తర్వాత మరో బ్యాచ్ రానుంది. ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌లకు 40 మంది చొప్పున విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు.

హాస్టల్ వసతి లేక ఇబ్బందులు

విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినప్పుడు అనుబంధంగా హాస్టల్ కూడా ఏర్పాటు చేయాలి. కనీసం తాత్కాలిక భవనాల్లోనైనా హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. తరగతులకు దిక్కులేనప్పుడు హాస్టల్ ఏర్పాటు అత్యాశగానే కనిపిస్తుంది. విద్యార్థుల హాస్టల్ కోసం ప్రైవేటు భవనాల కోసం నరసాపురంలో ప్రయత్నించినా లభ్యం కాకపోవడంతో ప్రైవేటు పీజీ హాస్టల్స్‌లో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం హాస్టల్ వసతి సమకూర్చాలి. గత ప్రభుత్వం ఇవేమీ చూడకుండానే విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించేసింది.

నత్తనడకన పనులు

ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు నరసాపురం మండలం లిఖితపూడి వద్ద 40 ఎకరాలు కేటాయించారు. భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. కొంత భాగం పిల్లర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇతర స్థలమంతా పూడికతోనే సరిపెట్టారు. నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. పరిపాలనా భవనం, కళాశాల. వైస్ ఛాన్స్‌లర్ బంగ్లా, స్టాఫ్ క్వార్టర్స్, విద్యార్థులకు హాస్టల్స్ నిర్మించాలి. నిధులు కేటాయించకుంటే పనులు పూర్తయ్యే అవకాశం లేదు. శాశ్వత క్యాంపస్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

స్వర్ణాంధ్ర కోసం ప్రయత్నాలు

నూతన విద్యా సంవత్సరం మూడో బ్యాచ్ రానుంది. అనుభవజ్ఞులైన సిబ్బంది ఉన్నా వసతుల లేమి వేధిస్తోంది. స్వర్ణాంధ్ర కళాశాలలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించడానికి అవకాశం ఇస్తామని యాజమాన్యం ముందుకొచ్చింది. ప్రభుత్వ అనుమతి రాకపోవడంతో 2 పర్యాయాలు చేసిన ప్రయత్నాలు వృథా అయ్యాయి. తాజాగా మరోసారి ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రయోగాలకు అవసరమైన ఆక్వా ల్యాబ్‌లను నిర్మించాలి. సాగుకు అనువుగా చెరువులను ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వంలో ఆక్వా పార్క్ ఏర్పాటుకు భూమిని కేటాయించగా పూడికతో సరిపెట్టారు. ఆక్వా విశ్వవిద్యాలయానికి అనుసంధానంగా ఆక్వా పార్క్ ఉంటుందని అప్పట్లో వైసీపీ నేతలు హడావుడి చేశారు. చుట్టు పక్కల సొంత చెరువులు ఉండేలా ప్రణాళికలు చేసుకున్నారు కానీ పార్క్ అందుబాటులోకి రాలేదు. ఇప్పుడైనా ఆక్వా పార్క్ అభివృద్ధి చేస్తే విద్యార్థుల ప్రయోగశాలగా అది ఉపయోగపడుతుంది.

తుఫాన్ భవనంలో తరగతులు!

నరసాపురం మండలం లక్ష్మీపురం తుఫాను భవనంలో ఆక్వా బీఎస్సీ తరగతులు నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల కోసం అధికారులు ప్రయత్నించినా ప్రయోజనం లేదు. నరసాపురంలో ప్రైవేటు కళాశాలలను సంప్రదించగా ఒక కళాశాల ముందుకొచ్చింది. అక్కడ తరగతులు నిర్వహణకు ఇంకా అనుమతి రాలేదు. తుఫాను భవనంలోనే తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. అక్కడ విద్యార్థులకు సరైన మౌలిక వసతులు లేవు. నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. గత ప్రభుత్వంలో దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్న ఆశతో అంతా ఎదురుచూస్తున్నారు.





ద్వారకాతిరుమల వేంకటేశ్వరునికి
శ్రీచక్రవార్యుత్సవం



కాళ్లకూరు వెంకన్న
కల్యాణోత్సవాలు ముగింపు

లోపలి పేజీలో

పోలీస్ శాఖ జిల్లా ప్రధాన కార్యాలయం
అద్దె భవనంలో అగచాట్లు

- కొలిక్కిరాని స్థల సేకరణ
- ప్రభుత్వ భూమి అందుబాటులో లేదు
- సిబ్బంది, ప్రజలకు తప్పని తిప్పలు

భీమవరం క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్పీ కార్యాలయం ఎక్కడనేది తేలలేదు. జిల్లాల విభజనతో భీమవరం కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్పీ కార్యాలయం నాలుగేళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతోంది. సొంత భవనం నిర్మించడానికి స్థలం అందుబాటులో లేదు. పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలం లేకపోవడంతో కొనుగోలు చేయాల్సిందే. పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని అద్దె భవనంలో ఎస్పీ కార్యాలయం ఉంది. భీమవరం పట్టణానికి సుమారు 4 కిలోమీటర్ల దూరం కాగా భీమవరం-తాడేపల్లిగూడెం రోడ్డు నుంచి సుమారు 2 కిలోమీటర్లు లోపలికి వెళ్లాలి. వర్షం వస్తే జారి పడుతున్నారు. జిల్లాపోలీసు కార్యాలయాన్ని పట్టణానికి దగ్గరలో ఏర్పాటు చేయాలని అధికారులు ఎన్నోసార్లు అభ్యర్థించినా ఫలితం లేకుండాపోయింది.



3 ఎకరాల స్థలం అవసరం

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలంటేనే సుమారు మూడు ఎకరాల స్థలం కావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భీమవరం చుట్టుపక్కన మూడు ఎకరాల ప్రభుత్వ స్థలం లేకపోవడంతో స్థలం కోసం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని మూడు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేస్తే పోలీసు ప్రధాన కార్యాలయ భవన నిర్మాణం సాధ్యమని పలువురు భావిస్తున్నారు. కొన్ని స్థలాలను జిల్లా అధికారులు పరిశీలించినప్పటికీ అవి తాత్కాలికంగా వాయిదాలు పడుతూనే వస్తుంది. ఎన్డీయే ప్రభుత్వం ద్వారా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం భీమవరం పట్టణానికి దగ్గరలో ఏర్పాటు చేయడానికి నాయకులు అనుకూలంగా ఉన్నట్లు సమాచారం.

అందరికీ దూరాభారం

ప్రతి సోమవారం జరిగే పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ కోసం 30 నుంచి 40 మంది ఎస్పీ కార్యాలయానికి వెళుతూ ఉంటారు. వారికి వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ఎస్పీ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్, పీసీఆర్‌బీ, ఐవోపీ సిబ్బంది ప్రతిరోజు కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది. రాకపోకలకు అనువుగా లేని ప్రాంతం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం దగ్గరలోకి రావాలని వారు కోరుకుంటున్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

గృహ నిర్మాణ పనుల కాంట్రాక్టర్‌కు నోటీసులివ్వండి

అధికారులకు కలెక్టర్ నాగరాణి ఆదేశం

భీమవరం రూరల్, మే 13 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస యోజనలో ప్రభుత్వం నిర్మిస్తున్న పేదల ఇళ్లకు సంబంధించి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖాధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆప్షన్-3లో కాంట్రాక్టర్ ద్వారా ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లలో అజయ్ వెంచర్స్ కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాలో 6960 ఇళ్లను ఆప్షన్-3 కేటగిరీలో నిర్మిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 894 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులలో గృహ నిర్మాణం చేసుకోలేని వారికి ప్రభుత్వ ఇల్లు కట్టించి ఇచ్చేలా ఆప్షన్-3 కేటగిరిలో జిల్లాలో 6,960 గృహాలు చేపట్టడం జరిగిందన్నారు. నిర్మాణ పనులు తీసుకున్న 49 మంది కాంట్రాక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో జాప్యం చేసిన అజయ్ వెంచర్స్‌కు సంబంధించిన ముగ్గురు కాంట్రాక్టర్లకు, ప్రగతి సాధించని వారికి నోటీసులు జారీ చేసి గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చియ్య, డ్వామా పీడీ కేసీహెచ్.అప్పారావు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న బాబ్జి

సీఎం చంద్రబాబును కలిసిన వలవల బాబ్జి

పెంటపాడు, మే 13(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి మంగళవారం అమరావతిలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు ఇంతటి అవకాశాన్ని కల్పించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి గుర్తింపు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు బాబ్జి తెలిపారు.

భీమవరం ఉష్ణోగ్రతలు

గరిష్ఠం : 42.0

కనిష్ఠం : 27.0

డీఎస్సీ అభ్యర్థులకు
ఆల్ ది బెస్ట్

- ధర్మారావు ఫౌండేషన్ ద్వారా 110 రోజులుగా ఉచిత శిక్షణ
- అభ్యర్థులకు భోజన సౌకర్యం
- శిక్షణకు రూ.50 లక్షలు వెచ్చించిన మంత్రి నిమ్మల రామానాయుడు
- నిష్ణాతులతో బోధన
- నేడు శిబిరం ముగింపు

పాలకొల్లు, మే 13(ఆంధ్రజ్యోతి): ధర్మారావు ఫౌండేషన్ ద్వారా మంత్రి నిమ్మల రామానాయుడు డీఎస్సీ అభ్యర్థులకు 110 రోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. బుధవారం శిక్షణ ముగియనుండడంతో అభ్యర్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతూ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిబిరంలో 110 రోజుల పాటు 800 మంది అభ్యర్థులకు నిష్ణాతులైన సిబ్బంది శిక్షణ ఇచ్చారు. పాలకొల్లు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల వారు శిక్షణ పొందుతున్నారు. కోచింగ్ నిర్వహణకు మంత్రి నిమ్మల దాదాపు రూ.50లక్షలకు పైగా వెచ్చించారు. బీఆర్ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రంలో బోధన, భోజనం, వసతి ఏర్పాట్లు చేశారు.

అభ్యర్థులను ఆరా తీసి..

తన వద్దకు వచ్చిన పలువురు అభ్యర్థులను వివరాలు అడిగారు. పాలకొల్లు నియోజకవర్గం, పరిసర ప్రాంతాలలో ఎంతమంది డీఎస్సీకి హాజరవుతారని, శిక్షణకు ఎక్కడికి వెళతారని ఆరా తీశారు. సుమారు 800 మంది ఉంటారని, అందరూ శిక్షణకు వెళ్లలేరని తెలుసుకున్నారు. ఇంటి దగ్గరే ఏదో చదువుకుంటారని తెలియడంతో మంత్రి రామానాయుడు ఉచిత శిక్షణ ఏర్పాట్లు చేశారు. విజయవాడ నుంచి నేరుగా అవనిగడ్డ ప్రగతి శిక్షణ సంస్థకు వెళ్లి పరిస్థితిని వివరించారు. పాలకొల్లులో శిక్షణ ఇవ్వాలని, తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ఖర్చులు భరిస్తుందని వారికి చెప్పి ఒప్పించారు. మొత్తం మీద 800 మంది శిక్షణ పొందారు.



శిక్షణ పొందుతున్న డీఎస్సీ అభ్యర్థులకు సూచనలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

బీఆర్ఎంవి మునిసిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫ్యాన్‌లు, లైట్లు, దోమతెరలు తదితర సౌకర్యాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహించారు. శిక్షణ పూర్తి కావడంతో ముగింపు సభ జరగనుంది. అభ్యర్థులు మనకు కృతజ్ఞతలు చెప్పడానికి కాదని, వారందరికీ అల్ ది బెస్ట్ చెప్పాలని మంత్రి అనుచరులకు సూచించారు.

కుక్క..తిక్క



వేసవి ఎండలకు రెచ్చిపోతున్న శునకాలు

ఎండదెబ్బ, ఆహారపదార్థాల కొరతతో మనుషులపై దాడులు

ఆసుపత్రులకు పరుగెడుతున్న కుక్కకాటు బాధితులు

ఏలూరు క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి) : వేసవి ఎండలకు మానవులే కాదు, జంతువులు, పశు పక్ష్యాదులు తల్లడిల్లిపోతున్నాయి. వేసవిలో ముఖ్యంగా కుక్కలు రోడ్ల పైన పడుకునే ఉంటున్నాయి. సాధారణంగా కుక్కలు రాత్రివేళ మెలకువగా ఉంటూ తెల్లవారు జామున 4 గంటల నుంచి నిద్రపోతాయి. పగలు అవ కాశాన్ని బట్టి అవి కాస్త మాగన్నుగా నిద్ర పోతూ ఉంటాయి. ఎక్కువ శాతం కుక్కలు వాటికి ఎక్కడ అయితే ఆహారం పెడతారో ఆ ఇంటి సమీపంలో లేదా రోడ్డు ముందే తిష్టవేసి ఉంటాయి.కానీ ప్రస్తుతం మండుతున్న ఎండలకు కుక్కలు వడదెబ్బకు గురై అవి



కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్లపైన పడుకుంటున్నాయి. ఆ సమయంలో వాహన దారులు ఎవరైనా ఆ పక్క నుంచి వెళితే వారిపైన దాడులు చేస్తున్నాయి. జిల్లాలో రోజుకు 100 మంది పైగా బాధితులు కుక్క కాటు బారిన పడుతూనే ఉన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రికి రోజుకు కొత్త కుక్కకాటు బాధితులు 25 నుంచి 35 మంది వస్తున్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోనే కుక్కకాటు ఇంజక్షన్లు రోజుకు 100 మందికి చేస్తున్నారు.

ఆహారం కోసం దాడులు

గతంలో కుక్కలను మందుపెట్టి హతమార్చేవారు. వాటిని చంపకూడదనే నిబంధనలు అమలులో ఉండడంతో చివరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. గతంలో ఇళ్లల్లో వంటలు చేసుకుని మిగిలిన అన్నం వీధికుక్కలకు పెట్టేవారు. ప్రస్తుతం ఎక్కువశాతం మంది ఆరోగ్య నియమాలు అంటూ ఆహారాన్ని తినడం తగ్గించేశారు. మరికొంత మంది వంటలు చేసుకునే సమయం లేకపోవడంతో తమకు సరిపోయేలా స్విగ్గీ, జమాటాల్లో ఆర్డర్ పెట్టుకుని తెప్పించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే వీధి కుక్కలకు ఆహారం దొరక్క ఆకలితో తల్లడిల్లిపోతూ ఎవరైనా చేతిలో ఆహార పదార్థాలు పట్టుకు వెళ్తుంటే వాసన పసిగట్టి వారిపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లల పైనే ఎక్కువగా దాడులు చేస్తున్నాయి.

ఈ జాగ్రత్తలు ఎంతో ముఖ్యం

కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో 15 నుంచి 25 నిముషాలు పంపు కింద లేదా జాలువారే నీటి కింద కడగాలి. టీటీ ఇంజక్షన్ వేయించుకోవాలి. సాధారణంగా మూడు డోసుల ఏఆర్‌వీ ఇంజక్షన్ చేయించుకోవాలి. 1,3,7,28 రోజుల వారీగా ఈ డోసు తీసుకోవాలి. వీటితో పాటు ఇమ్యూనోగ్లోబ్యులిన్ ఇంజక్షన్ చేయించుకోవాలి. ఒకవేళ మెదడుకు దగ్గరలో కాని నరాలపై కరిస్తే ఖచ్చితంగా సీరమ్ ఇంజక్షన్ చేయించు కోవాలి. కుక్క కరిచిన తర్వాత పత్యం అనేది అవసరమే లేదు. కుక్క కరిచిన పది రోజుల వరకూ ఆ కుక్కను పరిశీలించాలి. అది మరణిస్తే ఖచ్చితంగా రాబిస్ వ్యాధి ఉన్నట్లేనని గుర్తించాలి. పెంపుడు కుక్కలకు ఖచ్చితంగా ఏఆర్‌వీ డోసు ఇంజక్షన్లు చేయించాలి.

నిర్లక్ష్యం వద్దు

రాబిస్ వ్యాధి ఎక్కువ శాతం కుక్కకాటు వల్లే వస్తుంది. పెంపుడు కుక్కలకు ఏఆర్‌వీ వ్యాక్సిన్లు వేయించాలి. కుక్క కరిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. కరిచిన వెంటనే 15 నిముషాల నుంచి 25 నిముషాల పాటు సబ్బుతో కడగాలి. కుక్కకాటు గాయాలపైన పసుపు, కాఫీపొడి వంటి వాటిని వేయకూడదు. కట్లు కట్టకూడదు. వైద్యులను వెంటనే సంప్రదించాలి. ఎక్కువ భాగం గాయం అయితే సీరమ్ ఇంజక్షన్ ఇచ్చి కుట్లు వేస్తారు. కుక్కలు సాధారణంగా పశువులను కరుస్తూ ఉంటాయి. ఆ పశువుల నోటి వెంబడి జాలువారే లాలా జలంతో కూడా రాబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. పాలిచ్చే ఆవులు, గేదెలను కుక్క కాటు వేస్తే పాలు తీయకూడదు, తాగకూడదు. వాటికి కూడా ఏఆర్‌వీ ఇంజక్షన్లు ఇప్పించాలి. వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఆటలకు వీధుల్లోకి వెళుతూ ఉంటారు. కుక్కలు ఉండే ప్రాంతాలకు వెళ్లనీయకుండా జాగ్రత్తపడాలి. 24 గంటలు ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందిస్తారు. ఏఆర్‌వీ ఇంజక్షన్లు ఉన్నాయి.

డాక్టర్ ఎం.సుమన్, అత్యవసర విభాగపు వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఏలూరు

కొల్లేరు పక్షుల విలవిల..



కైకలూరు, మే 13 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ఎండ వేడికి కొల్లేరు పక్షులు సైతం విలవిల్లాడుతున్నాయి. కొల్లేరులో నీరు లేక అడుగంటి పోవడంతో పక్షులు చిన్నచిన్న నీటిగుంటల వద్ద దాహార్తిని తీర్చుకుని సేద తీరుతున్నాయి. స్వదేశీ, విదేశీ పక్షులు సైతం నీటి కోసం సుదూర ప్రాంతాలకు తరలి వెళుతున్నాయి. ఆటపాక పక్షుల కేంద్రంలో నీరు అడుగంటిపోవడంతో విదేశీ వలస పక్షులు కొల్లేరు సరస్సు నడిబొడ్డున ఉన్న నీటి గుంటలను, సమీపాన ఉన్న చేపల చెరువుల్లోకి వెళుతున్నాయి. దీంతో కొల్లేరులో నీరు లేకపోవడంతో మేత పుష్కలంగా లేక పక్షులు అల్లాడుతున్నాయి.

కొల్లేరులో చిన్నపాటి నీటిగుంటల్లో సేద తీరుతున్న పక్షులు

పచ్చళ్ల సీజన్

వీరికి ఉపాధి



పచ్చడి కోసం ముక్కలు నరుకుతున్న దృశ్యం

గణపవరం, మే13 (ఆంధ్రజ్యోతి): వైశాఖ మాసం వచ్చిందంటే ప్రతీ ఇళ్ల మామిడి పచ్చళ్లతో కళకళాడుతుంటాయి. గణపవరం మార్కెట్‌లో పచ్చడి మామిడికాయలు ముంచెత్తాయి. ఈ ఏడాది పొడవునా మామిడితో చేసే పచ్చళ్లను నిల్వ చేసుకునేందుకు ప్రతీ తెలుగింటిలో స్త్రోమతలను బట్టి తయారు చేస్తుంటారు. ఆవకాయ పచ్చళ్లకు చిన్నరసాలు 100 కాయలు రూ.1000 నుంచి 1200, కొత్తపల్లి కొబ్బరి వందకాయలు రూ.2 వేల నుంచి 2500 వరకు అమ్ముతుండగా బిజర్లు కూడా ఇంచు మించు ఇవే ధరలు పలుకుతున్నాయి, మాగాయి పచ్చళ్లకు అధికంగా వినియోగించు కునే రకాలు 1200 నుంచి 1500 వరకు విక్రయాలు జరిగాయి. మెట్ట ప్రాంతమైన చింతలపూడి, జంగారెడ్డిగూడెం, జీ.కొత్తపల్లి, కంసాలిగుట్టతో పాటు తుని ప్రధానంగా తదితర ప్రాంతాల నుంచి ఈ మామిడి కాయలు దిగుమతి అవుతుంటాయి.



పలువురికి ఉపాధి

ఈ పచ్చడి సీజన్‌లో ముక్కలు కోసేవారికి ఉపాధి లభిస్తుంది. వారపుసంతలకు, పచ్చడి సీజన్ రోజుల్లోనూ మామిడిముక్కలు నరికే మహిళలతో సహా కుటుంబాలు తరలివచ్చి మామిడి ముక్కలు నరకటమే జీవనోపాధిగా మలుచుకుంటున్నారు. జిల్లాలోని తాడేపల్లి గూడెం, పెనుమంట్ర, మార్టేరు, మాముడూరు, పాలకొల్లు, ఆకివీడు, భీమవరం, గణపవరం తదితర ప్రాంతాల నుంచి సుమారు 20 కుటుంబాలకు చెందిన మహిళలతో సహా వచ్చి పచ్చడి మామిడి ముక్కలను నరికి ఉపాధి పొందుతున్నారు. కాయకు రూ.4 చొప్పున 100 కాయలకు రూ.400 తీసుకుంటారు. గత ఏడాదికి కాయకు రూ.3 చొప్పున వంద కాయలకు రూ.300 వసూలు చేయగా ఈ ఏడాది మాత్రం కాయకు రూ.4 చొప్పున తీసుకుంటున్నారు. అలాగే ఆవకాయ, మాగాయ పచ్చళ్లు పట్టేందుకు కూడా 100 కాయలకు రూ.150 నుంచి రూ.200 వరకు మహిళలు తీసుకుంటున్నారు. పచ్చళ్లు పట్టే అను భవం లేనివారు ఈ పచ్చళ్లు పట్టే మహిళలను ఆశ్రయిస్తున్నారు. పలు కుటుంబాలకు ఈ వేసవి నెలరోజులు జీవనోపాధిగా మారిందని ముక్కలు నరికేవారు, పచ్చళ్లు పట్టే మహిళలు తెలిపారు.

భీమవరం ప్రభుత్వాసుపత్రికి కొత్త వెలుగు

ఫ్యాన్లు, లైట్లు కొత్తవి ఏర్పాటు

గత ప్రభుత్వంలో మరమ్మతులకు గురైనా పట్టించుకోని అధికారులు

భీమవరం క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి) : భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి కొత్త రూపు సంతరించుకుంటుంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఆసుపత్రి అభివృద్ధిని కుంటుపడేలా చేయడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు అనేక అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాలోని ఎంతో పేరుగాంచిన భీమవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం 300 నుంచి 400 వరకు ఓపీ రోగులు వస్తూ ఉంటారు. అలాగే ఆసుపత్రిలో 60 నుంచి 70 మంది వరకు వైద్యం పొందుతూ ఉంటారు. అలాంటి పేరున్న ఆసుపత్రిలో సేవలు అంతంత మాత్రంగా ఉండటంతో అధికారులు దృష్టి పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో మూలనపడ్డ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, సీసీ కెమెరాలు వంటివి తొలగించి వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటుకు సన్నద్ధమయ్యారు. ఆ కోణంలోనే భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి 250 ట్యూబ్‌లైట్లు, 100 ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులుగా ఆ పనులు కొనసాగుతున్నాయి. గతంలో రోగులు సరైన ఫ్యాన్లు, లైట్లు లేక అవస్థలు పడేవారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఫ్యాన్లు తిరగకపోవడంతో అసహనం వ్యక్తం చేసేవారు. ఇప్పుడు ఫ్యాన్లు ఏర్పాటు వల్ల కొంత వరకు అవస్థలు తప్పుతాయని అంటున్నారు.



లైట్ల ఏర్పాటు

అభివృద్ధి కమిటీ ఏర్పాటయ్యేనా..?

గత తెలుగు దేశం ప్రభుత్వంలో 2014 నుంచి 2019 వరకు అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి ఆసుపత్రిలో కావలసిన వసతులు, వాటికి రావలసిన నిధులు, పలు అంశాలపై కమిటీ చర్చించి తీర్మానాలు చేసేది. తద్వారా ఆ నివేదికను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళి ఎంతో కొంత ఆసుపత్రికి మేలు జరిగే విధంగా కృషి చేసేవారు.2019 నుంచి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి కమిటీ అనేది లేకుండాపోయింది. ఏదో ఏర్పాటు చేశామన్న చందాన కమిటీ ఏర్పాటు చేశారు తప్ప ఒక్క సమావేశం కూడా లేకపోవడంతో ఆసుపత్రి అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి కమిటీ ఉంటే నెలకు రెండు నుంచి మూడుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఆసుపత్రికి కావలసిన పరికరాలు ఏర్పాటు చేసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు ఏడాది కావస్తున్నా కూడా ఇప్పటివరకు అభివృద్ధి కమిటీ ఏర్పాటు కాకపోవడంపై పలువురు నుంచి ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.



ఫ్యాన్లు బిగిస్తున్న ఎలక్ట్రీషియన్లు



థియేటర్‌లో మాట్లాడుతున్న చిత్ర హీరో శ్రీవిష్ణు

ఏలూరులో సింగిల్ మూవీ యూనిట్ సందడి

ఏలూరు రూరల్, మే 13 (ఆంధ్రజ్యోతి) : గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై తెరకెక్కిన సింగిల్ చిత్రం యూనిట్ సభ్యులు మంగళవారం ఏలూరులో సందడి చేశారు. హీరో శ్రీవిష్ణు, హీరోయిన్ కేతిక శర్మ, లవ్‌టూడే ఫేమ్ ఇవానా హీరో హీరోయిన్లుగా నటించిన సింగిల్ మూవీ ఇటీవల విడుదలైన అన్ని థియేటర్స్‌లో విజయవంతంగా ప్రదర్శించబడుతుంది. చిత్ర విజయయాత్రలో భాగంగా యూనిట్ సభ్యులు ఏలూరు ఎస్‌వీఎస్ థియేటర్‌లో మ్యాట్నీ షోలో సందడి చేశారు. ప్రేక్షకులను అలరింపజేశారు. చిత్రంలో డైలాగులు చెప్పి, చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో శ్రీవిష్ణు, డైరెక్టర్ కార్తీక్‌రాజు మాట్లాడుతూ సింగిల్ మూవీ విడుదలైన ప్రతీచోట హిట్ టాక్ వస్తుందన్నారు. కామిడీతో పాటు కుటుంబ సమేతంగా చూసేవిధంగా చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు.కమెడియన్ వెన్నల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సారాను వదిలిపెట్టిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి

14405 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు

కలెక్టర్‌కు వివరించిన ఎక్సైజ్‌శాఖ అధికారులు

ఏలూరు, మే 13 (ఆంధ్రజ్యోతి) : సారా నిరోధానికి ఎక్సైజ్, ఇతరశాఖలు సంయుక్తంగా నిర్వహించిన నవోదయం-2.0 పురోగతిని కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం రాత్రి సమీక్షించారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 142 గ్రామాల్లో 113 గ్రామాల్లో సారా నిర్మూలన చేపట్టామన్నారు. మిగతా 29 గ్రామాల్లో ఈ నెలాఖరులోగా సారాను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. జిల్లాలో సారాకు దూరంగా ఉన్న వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేందుకు 14405 ట్రోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేశామన్నారు. దీన్ని వినియోగించడానికి ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా...శ్రీచక్రవార్యుత్సవం



ద్వారకాతిరుమల, మే 13 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి వైశాఖ మాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో విశేష కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం శ్రీచక్రవార్యుత్సవం ఆలయ యాగశాల ప్రాంగణంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ఆవరణలో శ్రీవారు, అమ్మవార్లు, చక్రపెరుమాళ్లను ఒక వేదికపై ఉంచి పూజలు చేశారు. సుగంధ ద్రవ్యాలు, పంచపల్లవులు, శ్రీచందనం, పసుపు, మంత్రపూత జలంతో శ్రీచక్రస్వామిని అభిషేకించారు. చక్రపెరుమాళ్లను శిరస్సుపై ఉంచి అర్చకులు పలువురికి స్నానం చేయించారు. పూర్ణాహుతి హోమం నిర్వహించారు. సాయంత్రం సర్వాది దేవతలకు ఉద్వాసనగా ధ్వజావరోహణ జరిగాయి.

ఉభయనాంచారులతో చిన్నతిరుమలేశుడు మంగళవారం ఉదయం తిరువీధుల్లో అట్టహాసంగా ఊరేగారు. తొళక్క వాహనంపై శ్రీచక్రపెరుమాళ్ల, ఉభయదేవేరులతో చిన వెంకన్నను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం సన్నాయివాయిద్యాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ క్షేత్ర తిరువీధుల్లో ఊరేగించారు.

కాళీయమర్దనుడిగా శ్రీవారు

కాళీయమర్దనుడిగా శ్రీవారు మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. కాళింది మడుగున కాళీ యుడనే విషసర్పం మదాన్ని అణిచివేసే విధంగా ఉన్న ఈ అలంకారం భక్తజనులకు నేత్రపర్వ మైంది. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



వైభవంగా వేదసభ

హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని ఆలయ అర్చకులు ఉద్బోధించారు. చినవెంకన్న ఆస్థానంలో మంగళవారం సాయంత్రం వేదసభ నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై ఉంచి ప్రత్యేక అలంకారాలు చేశారు. వేదికపై అర్చకులు వారికి ఎదురుగా పండితులు, అధికారులు, ఆగమ విద్యార్థులు కొలువుతీరారు. కల్యాణమూర్తులను కీర్తిస్తూ మంత్రోచ్ఛరణలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు, అధికారులను ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి అలహసింగరాచార్యులు సత్కరించారు.

పద్మావతీ సరోవరంలో కాళ్లకూరు వెంకన్నకు..

కాళ్ళమే 13 (ఆంధ్రజ్యోతి): కాళ్లకూరులో ఉన్న స్వయంభూ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పద్మావతీ సరోవరంలో చక్రస్నానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కాళ్ళ ఎస్‌ఐ ఎస్.శ్రీనివాసరావు దంపతులు స్వామి అమ్మవార్లకు వసంతోత్సవం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎం.అరుణ్‌కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు.





హనుమజ్జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

17 నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు

హనుమాన్ జంక్షన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా హనుమజ్జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఈ నెల 17 నుంచి 22 వరకు స్థానిక అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి ఆలయ ఈవో తారకేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక గ్రామపెద్దలు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ పోస్టర్లు, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్, జిల్లా అధికారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, తదితరులు పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేస్తున్న ప్రైవేట్ ల్యాబ్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు

ప్రైవేటు ల్యాబ్స్ నిర్వాహకుల ఫిర్యాదు

ఏలూరు అర్బన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బందిమంటూ బెదిరింపులు, ఆపై లంచాలను డిమాండ్ చేస్తున్న వైనంపై జిల్లా ప్రైవేట్ ల్యాబ్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, సతీష్, కోశాధికారి సత్యకుమార్, తదితరులు మంగళవారం రాత్రి డీఎంహెచ్‌వో డాక్టర్ మాలినికి ఫిర్యాదు చేశారు. సంఘ నాయ కులు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సును పూర్తిచేసుకుని స్వయం ఉపాధికోసం ల్యాబ్‌లను నిర్వహించుకుంటున్నామని, రోగనిర్ధారణ సేవల్లో లోపాలున్నాయంటూ పలువురు డీఎంహెచ్‌వో కార్యాలయానికి ఫిర్యాదులు చేస్తున్నారని వాటిపై చర్యలు చేపట్టకుండా ఉండటానికి ఫార్మాలిటీస్ (లంచం)గా ఇవ్వాల్సిందిగా మీనాక్షి పేరుతో ఓ మహిళ డిమాండ్ చేసున్నారని వివరించారు.

గత కొన్ని రోజులుగా అపరిచిత వ్యక్తుల నుంచి ఇటువంటి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని తెలిపారు. తమకు వచ్చిన బెదిరింపుల కాల్స్ నెంబర్లను డీఎంహెచ్‌వోకు అందజేసిన ఫిర్యాదులో వివరించారు.డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బందిగా చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిగురించి ఆరా తీసి మోసాన్ని నివారించాలని అభ్యర్థించారు. నకిలీ ఫోన్‌కాల్స్ గురించి కలెక్టర్‌కు తెలియజేస్తానని డీఎంహెచ్‌వో డాక్టర్ మాలిని హామీ ఇచ్చారని సంఘ నాయకులు తెలిపారు.

18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష

19 నుంచి 27 వరకు ఏపీ ఈఏపీ సెట్

» ఉమ్మడి పశ్చిమ జిల్లాలో పరీక్ష కేంద్రాలు, అభ్యర్థుల ఖరారు

ఏలూరు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి):దేశంలోని 23 ఐఐటీల్లోని ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు ఈనెల 18న నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌-2025 పరీక్షకు ఉమ్మడి పశ్చిమ జిల్లాలో పరీక్ష కేంద్రాలు, అభ్యర్థుల సంఖ్య ఖరారయ్యాయి. దీంతోపాటే రాష్ట్రంలోని ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశాలకు 19నుంచి 27వరకు నిర్వహించే ఏపీ ఈఏపీ ప్రవేశపరీక్ష (ఈఏపీసెట్/పూర్వపు ఎంసెట్)పరీక్ష కేంద్రాలు కూడా ఖరారు చేశారు. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన విద్యార్థులకు అడ్వాన్స్‌-2025 పరీక్ష రాసేందుకు అర్హత కల్పించారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు షిఫ్టులో పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు షిఫ్టులో పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. ప్రతీ విద్యార్థి రెండు పేపర్లనూ రాయాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాలుగా ఎంపికైన ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు 180 మంది విద్యార్థులు చొప్పున, సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలుకు 144మంది చొప్పున విద్యార్థులను కేటాయిం చారు. పరీక్ష ప్రారంభసమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రం ప్రధాన ప్రవేశద్వారాన్ని మూసివేస్తారు.

ఏపీ ఈఏపీ సెట్ కేంద్రాలు..

ఈనెల 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు, 21, 22,23,24,26,27తేదీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం షిఫ్టులో 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్టులో 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల్లో 190మంది విద్యార్థుల చొప్పున కేటాయించారు. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు 21వ తేదీ నుంచి 26వ తేదీవరకు ఒక్కో షిఫ్టునకు 178 మంది చొప్పున, 27న ఉదయం షిఫ్టునకు 170మంది విద్యార్థులను కేటాయించారు. సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలు పరీక్ష కేంద్రానికి అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ పరీక్షలకు ఒక్కో షిఫ్టునకు 161మంది చొప్పున, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రానికి అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ పరీక్షలకు ఒక్కో షిఫ్టులో 150మంది విద్యార్థులు చొప్పున కేటాయించారు. పూర్తిస్థాయి మార్గదర్శకాలు కొద్దిరోజుల్లో విడుదలవుతాయి.

పశ్చిమ గోదావరి జిల్లాలో..

భీమవరం రూరల్ : పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 18న 70 మంది జేఈఈ అడ్వాన్స్‌ పరీక్ష రాయనున్నారు. ఏపీ ఈఏపీ సెట్ పరీక్ష కేంద్రాలు ఇలా.. భీమవరం పట్టణంలో ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. తాడేపల్లిగూడెంలో శశి ఇంజనీరింగ్ కళాశాల, వాసవీ ఇంజనీరింగ్ కళాశాల, నరసాపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఈఏపీసెట్ నిర్వహిస్తారు.

రూ.20 లక్షల అవినీతిపై వారంలో నివేదిక

ద్వారకాతిరుమల, మే 13 (ఆంధ్రజ్యోతి): రామన్నగూడెం పంచాయతీలో వార్డు మెంబర్లకు తెలియకుండా రూ.20 లక్షలు నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆ సొమ్మును రికవరీ చేసి పంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని వార్డు సభ్యుడు పాకలపాటి భద్రరావు ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారుల నుంచి పరిష్కారం వచ్చింది. ఈ ఏడాది మార్చి 17న భద్రరావు ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై ఈనెల 8న రామన్నగూడెం పంచాయతీలో విచారణ నిర్వహించారు. దీనికి సర్పంచ్ నంగెడ్ల జ్యోతి, ఫిర్యాదుదారుడు, ఆరో వార్డు సభ్యుడు పాకలపాటి మాణిక్యాలరావు, పూర్వపు కార్యదర్శులు కె . నాగరాజు, కె.కృష్ణవేణి తదితరులు హాజరయ్యారు. సదరు విచారణ పూర్తిస్థాయి నివేదికను వారం రోజుల్లో ఉన్నతాధికారులకు అందజేయనున్నారు.

పాత మద్యం కేసులో ఐదుగురి బైండోవర్

భీమవరం క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పాత మద్యం కేసుల్లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను భీమవరం తహసీల్దార్ వారి వద్ద బైండోవర్ చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పాలపర్తి జోగయ్య, నేతిపూడి నానిబాబు, రాట్నాల సూర్యావతి, వీరమల్లు భాస్కరరావు, సీహెచ్.శ్యామ్‌సన్ అను వారు ఉన్నారు. ఏడాది కాలపరిమితిలో మరోసారి ఎక్సైజ్ నేరం చేసి దొరికిన యెడల లక్ష రూపాయలు జరిమానా కట్టాలని ఆదేశించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి సమక్షంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఏలూరు వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భీమవరం పరిధిలో పట్టుబడిన మద్యం సీసాలను భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశామని సీఐ కె.బలరామరాజు తెలిపారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ప్రశాంతం

ఏలూరు అర్బన్/భీమవరం రూరల్, మే 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఏలూరు జిల్లాలో ఇంగ్లీషు పరీక్షకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు జనరల్, ఒకేషనల్ విభాగాల్లో 4,858 మందికి 4,635 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 425 మందికి 384మంది హాజరయ్యారని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇంగ్లీష్ పరీక్షకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 8,074 మందికి 7718 హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరానికి 396కి 356 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏ విధమైన మాస్ కాపీయింగ్ జరగలేదని డీఐఈవో నాగేశ్వరరావు తెలిపారు.

ఢిల్లీ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఆరోపణల వెల్లువ


పాలకోడేరు, మే 13(ఆంధ్రజ్యోతి): గొల్లలకోడేరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారావుపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు ఒకరు తన కుమార్తెపై ప్రిన్సిపాల్ కృష్ణారావు అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా అత్యాచారానికి ప్రయత్నించాడని, అతడిపై పోక్సో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశాడు. మంగళవారం భీమవరం పట్టణానికి చెందిన జవ్వాది రమేష్ తన ఇద్దరు కుమారులను ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఏడాదికి రెండు లక్షలు చొప్పున ఫీజు కట్టే విధంగా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుకుని ప్రతి ఏడాది ఫీజు కట్టినప్పటికీ తనకు ఏ విధమైన రసీదు ఇవ్వలేదన్నారు. రెండు నెలల క్రితం స్కూల్‌కి వెళ్లగా ప్రిన్సిపాల్ కృష్ణారావు తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్ స్కూల్‌కి చీఫ్‌గా ఉన్నానని, అందువల్ల పదో తరగతి ప్రశ్నపత్రం తనకు ముందు రోజు వస్తుందని, మీ అబ్బాయికి ఎక్కువ మార్కులు వచ్చేలా చేస్తానని, దానికి కొంత డబ్బులు కట్టాలని చెప్పగా దానికి ఒప్పుకోలేదన్నారు. ఈనెల 9న స్కూల్ పునఃప్రారంభం విషయాన్ని తెలుసుకుందామని స్కూల్‌కి వెళ్లగా ప్రిన్సిపాల్ రావడం లేదని, అంతేకాకుండా ఇప్పటివరకు మీ అబ్బాయికి సంబంధించిన ఫీజు కట్టలేదని యాజమాన్యం తెలిపిందన్నారు. తిరిగి వస్తుండగా ప్రిన్సిపాల్ ఎదురుకావడంతో ఫీజుకు సంబంధించి నిలదీయగా తనకు, స్కూల్‌కు ఏవిధమైన సంబంధం లేదని చేతనైన పని చేసుకోమని దురుసుగా ప్రవర్తించాడు. ఇద్దరి పిల్లల ఫీజుకు సంబంధించి ఐదేళ్లకు రూ.పది లక్షలు కట్టానని, ఫీజు డబ్బులు స్కూల్ యాజమాన్యానికి చెల్లించకుండా ప్రిన్సిపాల్ సొంతంగా వాడుకున్నట్టు తెలిసిందని, తగిన విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టరకు వినతి పత్రం అందజేశారు.

కొత్తగా.. మరింత చేరువగా..

» ఉమ్మడి పశ్చిమ జిల్లాలో 9 రకాల బడులకు తుదిరూపు !

» ఇప్పుడున్న 2,921 ప్రభుత్వ పాఠశాలలన్నీ యథాతథం

రెండు రోజుల్లోగా టీచర్ల సర్దుబాటు : డీఈవో



ఏలూరు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను పునర్వ్యవస్థీకరిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు మంగళవారం విడుదల చేసిన జీవోలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తొమ్మిది రకాల బడులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పుడున్న 2,921 పాఠశాలల్లో ఏ ఒక్కటీ మూసేయకుండానే అన్నింటినీ కొనసాగిస్తూ కొత్త బడులను ప్రారంభిస్తుండడం విశేషం. విద్యాహక్కు చట్టం నిబంధనలకు లోబడి నూతన పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు గత కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు, విస్తృత చర్చలు, సమావేశాలు, కూడికలు, తీసివేతల కసరత్తు తర్వాతే నూతన పాఠశాలలపై నిర్ణయానికి వచ్చారు. దీని కనుగుణంగానే పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రామాణికంగా తీసుకుని కొత్త బడులకు ఎస్టీటీ, స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులను హేతుబద్ధీకరణ విధానం ద్వారా సర్దుబాటుచేసే ప్రక్రియను దాదాపు ఓ కొలిక్కి తెచ్చేందుకు జిల్లా విద్యాశాఖ ముమ్మర కసరత్తుచేస్తోంది. కొత్త బడుల ఉత్తర్వులపై డీఈవో వెంకటలక్ష్మమ్మ మంగళవారం రాత్రి వివరణ ఇస్తూ 'నూతన బడులకు ఉపాధ్యాయుల సర్దుబాటు మరో రెండురోజుల్లో పూర్తవుతుంది. మొత్తంమీద టీచర్ల బదిలీల షెడ్యూలు విడుదలయ్యే నాటికి పాఠశాలల వారీగా సర్దుబాటు పూర్తిచేస్తాం.' అని వివరించారు.

తొమ్మిది రకాల బడుల స్వరూపమిలా..

- **శాటిలైట్ ఫౌండేషనల్ స్కూలు..** పూర్వ ప్రాథమిక విద్య పీపీ-1, పీపీ-2 (ఎల్‌కేజీ, యూకేజీ) బోధి స్తారు. ప్రస్తుతమున్న ప్రాథమిక పాఠశాలకు ఒక కిలోమీటరు దూరంలోపు ఇవి ఏర్పాటవుతాయి. అంగన్‌వాడీ వర్కర్లు బోధిస్తారు. ఉమ్మడి జిల్లాలో పూర్వ ప్రాథమికవిద్య పాఠశాలల సంఖ్యను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సంస్థ నిర్ధారించాల్సిఉంది.
- **ఫౌండేషనల్ స్కూలు..** పీపీ-1, పీపీ-2తోపాటు ఒకటో తరగతి, రెండో తరగతి బోధిస్తారు. ఉపాధ్యాయ, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ 1:30 నిష్పత్తికి ఒక ఎస్టీటీ.. 31:60 నిష్పత్తికి ఇద్దరు ఎస్టీటీలు ఉంటారు. పూర్వ ప్రాథమికవిద్య తరగతులకు అంగన్‌వాడీ వర్కర్లే బోధిస్తారు. ఉమ్మడి జిల్లాలో ఇవి గడచిన విద్యాసంవత్సరం (2024-25)లో 164ఉండగా, వచ్చే జూన్‌నుంచి ప్రారంభమయ్యే 2025-26 విద్యాసంవత్సరంలో మరింత వికేంద్రీకరించి 315 ప్రారంభించాలని నిర్ణయించారు.
- **బేసిక్ ప్రైమరీ స్కూలు..** పీపీ-1, పీపీ-2లతోపాటే, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు బోధిస్తారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ఆధారంగా ఎస్టీటీ కేడర్ ఉపాధ్యాయపోస్టులను నిర్ణయించారు. గత విద్యాసంవత్సరం వరకు ఫౌండేషనల్ ప్లస్ స్కూళ్లుగా పిలిచిన ఈ స్కూళ్లను ఇపుడు బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా నామకరణం చేశారు. దీనికనుగుణంగానే గతంలోవున్న 2,147 ఫౌండేషనల్ ప్లస్ పాఠశాలల సంఖ్యను స్థానిక అవసరాలకు అనుగుణంగా కుదించి ఉమ్మడి జిల్లాలో 1508 బేసిక్ పాఠశాలను ఏర్పాటుచేయనున్నారు.
- **మోడల్ ప్రైమరీ స్కూలు..** గత ప్రభుత్వంలో ప్రైమరీ స్కూళ్లనుంచి బలవంతంగా 3, 4, 5 తరగతులను సమీప 186 హైస్కూళ్లకు తరలించి ఏర్పాటు చేసిన ప్రీహైస్కూళ్ల నుంచి నిర్వహించగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హైస్కూళ్లకు తరలించిన ప్రాథమిక తరగతులను మళ్లీ పూర్వపు ప్రాథమిక పాఠశాలలకే వెనక్కిరప్పించి, వాటికి కొన్నింటిని అదనంగాచేర్చి అన్ని వసతులతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పాఠశాలలే మోడల్ ప్రైమరీ స్కూళ్లు. ఉమ్మడి జిల్లాలో ఈ పాఠశాలలు 528 ఏర్పాటవుతున్నాయి. వీటికి హెచ్‌ఎంలుగా స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులను, ప్రతీ ప్రాథమిక తరగతికి ఒక ఎస్టీటీని నియమిస్తారు.
- **అప్పర్ ప్రైమరీ స్కూలు..** పీపీ-1, పీపీ-2లతోపాటు ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు బోధిస్తారు. బీపీఎస్/ఎంపీఎస్ మార్గదర్శకాల మేరకు టీచర్ల నియామకం ఉంటుంది. గతంలో 3 నుంచి 10వ తరగతి వరకు, 3 నుంచి 12వ తరగతి వరకు బోధించడానికి ప్రారంభించిన 159 రెండు రకాల హైస్కూళ్లను సంస్కరించి, వాటిస్థానే 84 ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రారంభించనున్నారు. వీటిలో ఎస్టీటీలు, స్కూల్ అసిస్టెంట్ కేడర్ టీచర్లు బోధిస్తారు.
- **హైస్కూలు..** గతంలో వున్న 255 ఉన్నత పాఠశాలలను సంస్కరించి, తాజాగా 6 నుంచి 10వ తరగతి వరకు, 6నుంచి 12వ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులతో బోధించేందుకు ఉమ్మడి జిల్లాలో 391 రెండు రకాల హైస్కూళ్లను ప్రారంభిస్తున్నారు.
- **హైస్కూలు ప్లస్..** బీపీఎస్ స్కూల్.. (బేసిక్ ప్రైమరీ స్కూలు) కలిపి ఒకే ప్రాంగణంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు/ ఒకటో తరగతినుంచి 12వ తరగతి (ఇంటర్‌విద్య)వరకు బోధించేందుకు ఉమ్మడి జిల్లాలో మొత్తం 41 పాఠశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో వున్న 10హైస్కూళ్ల(1-10తరగతులు)స్థానే నూతన విధానంలో 41 పాఠశాలలను ప్రారంభిస్తున్నారు.
- **మోడల్ ప్రైమరీ స్కూలు, హైస్కూలు ప్లస్..** ఒకే ప్రాంగణంలో ఒకటనుంచి పదో తరగతి వరకు లేదా ఒకటి నుంచి 12వ తరగతి వరకు బోధించేలా రెండు ప్యాటర్న్లలో ఉమ్మడి జిల్లాలో 54 పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు.

ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్

ఏలూరు, మే 13 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు మాక్‌డ్రిల్ ఉపయోగపడుతుందని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్‌లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాక్‌డ్రిల్ నిర్వహణ వల్ల విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలు గందరగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. అగ్నిమాపక సేవలు, ఎస్డీఆర్‌ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన ఆపదమిత్ర వలంటీర్లు, ఎన్‌సీసీ, విద్యుత్‌శాఖ, తదితర బహుళ విభాగాలు మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నాయి. కలెక్టరేట్ పైఅంతస్తులో అగ్నిప్రమాదం సంభవించింది అనే అంశంపై అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ సీహెచ్ రత్నబాబు, త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌సతీష్‌కుమార్, డాక్టర్ రాజీవ్, ప్రభాకర్, ఆర్‌వి నాగరాణి, నాంచారయ్య, జి.శేషగిరి, కలెక్టరేట్ సిబ్బంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.





ఏలూరు కలెక్టరేట్ నుంచి కిందికి దించుతున్న ఫైర్ సిబ్బంది.. అంబులెన్స్ వద్దకు తీసుకొస్తున్న దృశ్యం



వైద్యం చేస్తున్న డాక్టర్లు చిత్రంలో కలెక్టర్ వెట్రిసెల్వి



డాగ్ స్క్వాడ్



దెందులూరులో గ్యాస్ పైప్‌లైన్ వద్ద మాక్ డ్రిల్

దెందులూరులో గ్యాస్ పైప్‌లైన్ లీకేజీలపై..

దెందులూరు,మే 13 (ఆంధ్రజ్యోతి) : 'రాష్ట్రంలో అతిపెద్ద గ్యాస్ పైప్ లైను 1,375 కిలోమీటర్ల పొడవైన కాకినాడ నుంచి దెందులూరు మీదుగా గుజరాత్ రాష్ట్రం వెళ్లిన నేపథ్యంలో ఎక్కడైనా గ్యాస్ లీకేజీ అయితే తీసుకోవాల్సిన చర్యలపై' జాతీయ విపత్తు స్పందన దళం, ఎన్‌డీఆర్‌ఎఫ్ పది బెటాలియన్, పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో భారీ మాక్ డ్రిల్ నిర్వహించారు. మంగళవారం దెందులూరు రాజా రైస్ మిల్లు సమీపంలో రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాథరావు, పర్యావరణ పరిరక్షణ అధికారి కె.వెంకటేశ్వ రావు, రవాణాశాఖ అధికారి కల్యాణి, పలు కీలక శాఖల అధికారుల ఆధ్వర్యంలో 300మందితో భారీ మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని దెందులూరు గ్రామ సర్పంచ్ తోట యేసమ్మ, తహసీల్దార్ బత్తుల సుమతి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల ఆరుగురి మృతి

క్రైమ్ కార్నర్

ఏలూరు జిల్లాలో వేర్వేరుచోట్ల మంగళవారం మొత్తం ఆరుగురు మృతి చెందారు. భార్య పుట్టింటికి వెళ్లి రావడం లేదని ఇద్దరు.. డ్రెయినేజీలో పడి మాదేపల్లి వాసి ఒకరు.. రైలు నుంచి జారిపడి చికిత్స పొందుతూ మహిళ.. భార్యాభర్తల గొడవల నేపథ్యంలో పురుగుల మందు తాగి మరో మహిళ.. కడుపునొప్పి తాళ మరో మహిళ మొత్తం ఆరుగురు మృతి చెందారు.

ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్య



శ్రీను మృతదేహం

ఏలూరు క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి) : ఒంటరితనాన్ని భరించలేక ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన పల్లెపాముల శ్రీను(34) అతిగా మద్యం తాగే అలవాటు ఉంది. అతడి భార్య పుట్టింటికి వెళ్లి రావడం లేదు. భార్య రావడం లేదని మరింత ఎక్కువగా మద్యం తాగుతున్నాడు. ఒంటరి తనాన్ని భరించలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉరి వేసుకుని వేలాడుతుండగా చుట్టుపక్కల వారు చూసి వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.

పుట్టింటి నుంచి భార్య రావడం లేదని ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం, మే 13(ఆంధ్రజ్యోతి):మద్యానికి బానిసైన భర్తలో మార్పు రాకపోవడంతో తన ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రాకపోవడంతో మనస్తాపం చెందిన భర్త రాజులపాటి అప్పారావు (36) మంగళవా రం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హెచ్‌సీ ఎన్. ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాలివి.. మండలంలోని శ్రీనివాస పురంలో చికెన్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్న అప్పారావుకు అక్కంపేటకు చెందిన ప్రియాంకతో పన్నెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. అతడు నిత్యం మద్యం సేవిస్తూ భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడు. అనేకసార్లు పెద్దలలో పెట్టి మద్యం మానేయాలని చెప్పినా వినలేదు. ఎంతచెప్పినా భర్తలో మార్పు రాకపోవడంతో పదిహేను రోజుల క్రితం అతడి భార్య తన ఇద్దరి పిల్లలతో పుట్టింటికి వెళ్లింది. భర్త అనేకసార్లు ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పినా రావడం లేదని మనస్తాపం చెంది ఇంట్లోనే ఉరి వేసుకుని మృతిచెందాడు. మృతుడు తన స్నేహితుడికి ఈ విషయాన్ని ఫోన్ చేసి చెప్పాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెచ్‌సీ తెలిపారు.

డ్రెయినేజీలో పడి ఒకరు..

ఏలూరు క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి) : అతిగా మద్యానికి బానిసై ప్రమాదవశాత్తు డ్రెయినేజీలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామా నికి చెందిన వల్లూరు వెంకటేశ్వరరావు(52) తాపీ పనులు చేస్తూ ఉంటాడు. భార్య పిల్లలు ఉన్నారు. అతిగా మద్యం తాగే అలవాటు ఉంది. ఈనెల 12వ తేదీ ఏలూరు గజ్జలవారి చెరువు గోడపక్కన పూటుగా మద్యం తాగి ప్రమాదవశాత్తు డ్రెయినేజీలో పడి మృతి చెందాడు. ఈ సమాచారం మంగళవారం ఉదయం ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు అందడంతో ఎస్ఐ మదీనా బాషా తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి మహిళ..

రైలులో ప్రయాణిస్తున్న ఒక మహిళ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలకు గురై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కలకచర్ల గ్రామానికి చెందిన బొమ్మోతి కుమారి(40) హైదరాబాద్‌లో ఉన్న తన చెల్లిని చూడడానికి ఈనెల 12వ తేదీ రాత్రి తన తల్లిదండ్రులతో కలిసి ద్వారపూడిలో గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలు లేడీస్ కంపార్టుమెంట్ ఎక్కారు. రైలులో ప్రయాణిస్తుండగా ఏలూరు సమీపంలోని సత్రంపాడు వద్ద ప్రయా ణికుల రద్దీ ఉండడం వల్ల భోగి గుమ్మంలో ఉన్న ఆమె ప్రమాదవ శాత్తు జారిపడి తీవ్ర గాయాలకు గురైంది. 108 అంబులెన్సులో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ మంగళ వారం ఉదయం మృతి చెందింది. ఈ ఘటనపై ఏలూరు రైల్వే ఎస్ఐ పి.సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

చికిత్స పొందుతూ మహిళ..

భార్యాభర్తల మధ్య గొడవలతో తీవ్ర మనస్తాపానికి గురై ఒక మహిళ పురుగుల మందు తాగి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామానికి చెందిన కటారి చిననాగలక్ష్మి(19)కి భర్త చినకొండ ఉన్నారు. అతడి వేధింపులు భరించలేక ఈ ఏడాది ఏప్రిల్ 24న గడ్డి నివారణ మందుతాగి అప్పటి నుంచి తీవ్ర అస్వస్థతకు గురై విజయవాడ ప్రభుత్వాసుప త్రిలో చికిత్స పొందుతుంది. మంగళవారం మృతి చెందింది.

కడుపునొప్పి తాళలేక మరొకరు..

పెదవేగి, మే 13(ఆంధ్రజ్యోతి) : దీర్ఘకాలంగా వస్తున్న కడుపునొప్పి తాళలేక వివాహిత మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలివి.. జానంపేటకు చెందిన నున్నా కిశోర్, ఏసమ్మ(38) భార్యాభర్తలు గ్రామంలోని ఓ రైతు దగ్గర కమతం ఉంటున్నారు. ఏసమ్మ కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం కిశోర్ పనికి వెళ్లగా ఆమెకు తీవ్రంగా కడుపునొప్పి రావడంతో పురుగుల నివారణకు తీసుకొచ్చిన మందును తాగేసి, భర్తకు ఫోన్‌చేసి విషయం చెప్పింది. వెంటనే ద్విచక్రవాహనంపై ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ముగ్గురికి తీవ్ర గాయాలు

పిట్టలను కొట్టే మందు గుండు పేలి

రామవరంలో ఘటన.. క్షతగాత్రులు తమిళనాడు యువకులు



గాయాలపాలైన పవన్‌చరణ్, మరో వ్యక్తి

కైకలూరు, మే 13(ఆంధ్రజ్యోతి): ఆక్వా చెరువులపై పిట్టలను కొట్టేందుకు వినియోగించే మందుగుండు సామగ్రి పేలి ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన కైకలూరు మండలం రామవరంలో మంగళవారం ఉదయం జరిగింది. వివరాలివి.. ఇరవై రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రానికి చెందిన కొంతమంది చేపల, రొయ్యల చెరువులపై పక్షులను బెదరకొట్టేందుకు కూలిపని చేసుకునేందుకు గ్రామానికి వచ్చారు. అదే గ్రామంలో ఒక ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. మణి సతీష్, కాంతపు మణి ఇరువురు ఇంటిలోని నాటు తుపాకీకి వినియోగించే మందు కలుపుతుండగా ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. ఆ సమయంలో అక్కడ నిద్రిస్తున్న పవన్‌చరణ్‌తో సహా ముగ్గురుకి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఒక బాలుడు కూడా ఉన్నాడు. భారీగా పేలుడు శబ్దం వినిపించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కొంతమంది స్థానికులు ఆ ఇంటికి చేరుకుని ముగ్గురు యువకుల గాయాలను చూసి చలించిపోయారు. 108 ద్వారా వారిని కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన కృష్ణగిరి జిల్లా ఉత్తంగర్ మండలం వెల్లగుట్ట గ్రామానికి చెందిన మణిసతీష్, ఫ్రాన్స్ జిల్లా పాండిచ్చేరి గ్రామం నరీవర్ కాలనీకి చెందిన కాంతపు మణి, వీరిద్దరిని మెరుగైన చికిత్స కోసం ఏలూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తిరుమలై గ్రామానికి చెందిన పదిహేనేళ్ల బాలుడు పవర్‌చరణ్‌కు కైకలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరి ముగ్గురికి చేతులు, కాళ్ళు, ముఖాలకు తీవ్రంగా గాయాలయ్యాయి. కైకలూరు రూరల్ ఎస్ఐ వి.రాంబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నాటు తుపాకీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టరు ఢీకొని టీడీపీ కార్యకర్త మృతి

పాడె మోసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి, మే 13(ఆంధ్రజ్యోతి): పెదవేగి మండలం అమ్మపాలెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలివి.. భోగాపురం గ్రామానికి చెందిన మట్టా నాగరాజు(36) మంగళవారం ఉదయం గ్రామం సమీపంలోని హైవే సర్వీసు రోడ్డులో వాకింగ్ వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుకనుంచి వచ్చిన ట్రాక్టర్ అదుపు తప్పి అతడిని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై వీఆర్వో శ్రీనివాసరావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే చింతమనేని..

పార్టీకి కార్యకర్తలే బలమని, కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అన్నివిధాల ఆదుకుంటామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రోడ్డు ప్రమాద సమాచారం తెలుసుకుని నాగరాజు మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అతడి మృతదేహంపై పార్టీ జెండా కప్పి గ్రామంలో ఊరేగించారు. అతడి మృతదేహాన్ని శ్మశాన వాటికవరకు ఎమ్మెల్యే చింతమనేని పాడె మోశారు. అనంతరం శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో విషాదం నెలకొంది.



పాడె మోస్తున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ (ఇన్‌సెట్‌లో) నాగరాజు (ఫైల్)

ఇంజన్ వేడెక్కి పగిలిన ఆటో రేడియేటర్

» శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఘటన » వేడినీరు పడి పలువురికి గాయాలు

ద్వారకాతిరుమల, మే 13 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయ జంటగోపురాల వద్ద క్షేత్రదర్శనానికి వచ్చిన ఓ భక్తుని టాటాఏస్ ఆటోలోని రేడియేటర్ పగిలిన ప్రమాద ఘటన జరిగింది. వివరాలివి.. దెందులూరు మండలం పోతునూరుకు చెందిన ఓ భక్తుని కుటుంబం శ్రీవారి దర్శనార్థం క్షేత్రానికి వచ్చారు. జంట గోపురాల వద్దకు వచ్చేసరికి ఇంజన్ బాగా వేడెక్కి ఒక్కసారిగా పొగలువచ్చాయి. రేడియేటర్ బద్ధలై వేడినీరు లోపల కూర్చున్న వారిపై పడ్డాయి. పొగలు కమ్మడంతోపాటు ఆటో డోర్‌లు తెరుచుకోకపోవడంతో అక్కడి సెక్యూరిటీ, ఇతరులు డోర్‌లను పగులకొట్టి లోపలున్నవారిని బయటకు తీశారు. వారిలో పలువురికి వేడి నీరుపడి గాయాలయ్యాయి. ఓ బాలుడిపై వేడినీరు ఎక్కువగా పడి కాలుపై తోలు ఊడడంతో స్థానిక పీహెచ్‌సీకి చికిత్స నిమిత్తం తరలించారు.



బాల్య వివాహాలపై అవగాహన అవసరం

తణుకు రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి) :కిశోరి బాలికలు బాల్య వివాహాల పట్ల అవగాహనతో మెలగాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంకటలక్ష్మీ తెలిపారు. మంగళవారం కిశోరి బాలికల వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా దువ్వ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాటాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు

తణుకు : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో మంగళవారం వృద్ధులకు ఉచిత వైద్య సేలందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్. బి.రమేశ్ చంద్రబాబు వృద్ధులకు బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కాయల నాగేశ్వరరావు, జాల్లా అద్యక్షుడు అడ్డాల సత్యనారాయణ, ఇవటూరి లక్ష్మణరావు, సాదు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న రమేశ్

అవార్డు గ్రహీత వెంకట రత్నంకు అభినందనలు

పాలకొల్లు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి) : మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ జాతీయ మెమోరియల్ అవార్డును అందుకున్న పట్టణానికి చెందిన శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త యర్రంశెట్టి వెంకట రత్నంను మంగళవారం పలువురు అభినందించారు. ఆదివారం విజయవాడలో అవార్డును వెంకట రత్నం శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా రసధుని అధ్యక్షుడు కొట్టి భాస్కరరావు, హరివిల్లు అధ్యక్షుడు వంగా నరసింహారావు, సంస్కార భారతీ జిల్లా అధ్యక్షుడు చేగొండి వి.వి.సత్యనారాయణ మూర్తి, సినియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ మూర్తి తదితరులు వెంకట రత్నంను అభినందించారు.

అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామికి తిరుమంజన సేవ



పాలకొల్లు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి):స్థానిక వైష్ణవ దేవాలయ ఆవరణలోని అష్టభుజ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2వ రోజు మంగళవారం తిరుమంజన సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని, అండాళ్ళమ్మను శేష వాహనంపై ఉంచి తిరువీధి ఉత్సవాన్ని నిర్వ హించారు. ఆలయ ప్రధానార్చకులు కరి వెంకట శ్రీనివాసాచార్యులు, అర్చకులు కె.పవన్ కుమార్ ఆచార్యులు, పలువురు పండితులు, ఈవో బీవీవీఎస్ శంకర్, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు మాజేటి శివరాం, ఎన్.వి.కోటేశ్వరరావు, మామిడి బాబు, దేవత భాస్కరరావు, రేపాక ప్రవీణ్ భాను, ఆర్.వి.సుబ్బారావు, మాచేపల్లి నాగ అన్నపూర్ణ, మాజేటి సూర్యభవాని, గాదె వెంకన్న పాల్గొన్నారు. రాత్రి చంద్ర ప్రభ వాహనంపై ఉంచి తిరువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

సరస్వతి నదీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

నరసాపురం టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి): సరస్వతి నదీ పుష్కరాల నేపథ్యంలో ఈనెల 19 నుంచి 23 వరకు యాత్రికులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ సుబ్బన్నరెడ్డి తెలిపారు. కాళేశ్వరం దగ్గర ఉన్న సరస్వతీ నదీ ప్రదేశంలో గోదావరి ప్రాణహిత నదులు సంగమం జరిగే ప్రాంతంలో సరస్వతీ నది త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయాలనుకునే భక్తులు డిపోను సంప్రదించవచ్చన్నారు. 60 మంది భక్తులుంటే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. భద్రాచలం, మల్లూరు, మేడారం, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి మార్గాల గుండా బస్సు వెళ్తుందన్నారు. ఒక్కొక్కరికి టిక్కెట్ ధర రూ.3,900గా నిర్ణయించామని, వివరాలకు(73829 08122, 99592 25486) సంప్రదించాలని డీఎం కోరారు.

కుల గణన చేపట్టడం హర్షణీయం : బీసీ సంఘం


చంద్రశేఖర్‌కు ఉత్తర్వులిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేపట్టడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవానీ అన్నారు.షావుకారు పేటలో జరిగిన పట్టణ యూత్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు పాసర్ల మాధవ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పట్టణ యూత్ విభాగం అధ్యక్షుడిగా అత్యం చంద్రశేఖర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి.ముత్యాలరావు, కోరుకొండ సంతోషి, అందే ఉమానాగబాబు, వి.శ్రీనివాసరావు, కోరుకొండ సుబ్బారావు, డి.బాలాజీ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల చేర్పులు, మార్పుల దరఖాస్తుల స్వీకరణ

తాడేపల్లిగూడెం రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణతోపాటు అడ్రస్, పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నట్టు తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం వీఆర్‌వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌లు, సహకరిస్తారన్నారు. ప్రస్తుతానికి మార్పులు చేర్పులు మాత్రమే అమల్లోకి వచ్చాయన్నారు. కొత్తకార్డులు పొందేందుకు, చేర్పులు, మార్పులకు, కూడా కటుంబ సభ్యుల హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. మే 15 తరువాత వాట్సప్ గవర్నెన్స్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ చొరవతో అభివృద్ధికి నిధులు

మొగల్తూరు, మే13(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరవుతున్నాయని మొగల్తూరు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్, వార్డు సభ్యులు మాట్లాడారు. పవన్ కల్యాణ్ మొగల్తూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. మార్చి 28న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ వచ్చి గ్రామ సమస్యలు తెలుసుకుని వెంటనే ఉన్నత పాఠశాలకు రూ.కోటి 71 లక్షలు మంజూరు చేశారన్నారు. బస్‌షెల్టర్ల నిర్మాణానికి రూ.12 లక్షలు, పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.90 కోట్లు మంజూరుకు ప్రణాళిక రూపొందించారన్నారు. గ్రామంలో కల్యాణ మండపాల నిర్మాణాలకు మలివిడత నిధులు మంజూరు కానున్నాయన్నారు. సమావేశంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మంచినీటి శుద్ధికి స్థలం కేటాయించాలి

మొగల్తూరు, మే13(ఆంధ్రజ్యోతి): విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్‌ల ద్వారా మంచినీటి ప్రాజెక్టులకు నీటి సరఫరా చేసి ఆ నీటిని శుద్ధి చేసేందుకు మంచినీటి ప్రాజెక్టు వద్ద స్థలం కేటాయించాలని మెగా కనస్ట్రక్షన్స్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావుతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజ్జేశ్వరం నుంచి నేరుగా మంచినీటి ప్రాజెక్టులకు పైప్‌లైన్‌ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు మెగా కనస్ట్రక్షన్స్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రానున్న మూడేళ్లలో పైప్ లైన్ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు మొగల్తూరు, పేరుపాలెం సౌత్ గ్రామాలకు సంబంధించి సంపు, ఓహెచ్ఆర్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలంటూ మెగా కనస్ట్రక్షన్స్ సంస్థ సిబ్బంది కోరారు.

బీసీ నాయకుడు శంకర్రావు అరెస్టు బాధాకరం

తణుకు, మే13(ఆంధ్రజ్యోతి) : బీసీల రిజర్వే షన్లకోసం నిరంతరం పోరాడే కేసన శంకర్రావును అరెస్టు చేయడం బాధాకరమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా గౌరవాధ్యక్షురాలు వావిలాల సరళాదేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కులగణనపై చర్యలు త్వరతగతిన చేపట్టి మహిళలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇలాంటి అరెస్టులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

20న కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

నరసాపురం రూరల్/తణుకు/అత్తిలి, మే 13(ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.త్రిమూర్తులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని చిట్టవరంలో ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉద్యోగులు, కూలీలు ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మణ్, హరి, గంగాధర్, పెద్ది రాజు, ప్రసాద్‌లు పాల్గొన్నారు. తణుకులోని సివిల్ సప్లయ్ గొడౌన్ వద్ద కార్మికులతో కలిసి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ కరపత్రాలు ఆవిష్కరించారు. లేబరు కోడ్సు రద్దు చేయాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని, ధరలు తగ్గించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్నారావు, గార రంగారావు, రాము, నర్సింహమూర్తి పాల్గొన్నారు. అత్తిలి మండలం వరిఘేడులోని వ్యవసాయ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బల్ల చిన వీరభద్రరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ మాట్లాడారు. తమ డిమాండ్ల సాధన కోసం 20న ఉపాధి పనులకు రాకుండా బంద్ చేయాలన్నారు. కార్యక్రమంలో పితాని దానేశ్వరరావు, బొక్క శ్రీను, బాలం చంద్రకళ, జోగి శ్రీనివాసు, కట్టా కుమారి, బాలం తులసమ్మ, జోగి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విస్సాకోడేరులో గడ్డివాము దగ్ధం

పాలకోడేరు, మే 13(ఆంధ్రజ్యోతి): విస్సాకోడేరు గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పది ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. రైతు బండారు సత్యనారాయణ పశుగ్రాసం నిమిత్తం పది ఎకరాల ఎండుగడ్డిని నిల్వ చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు ఆ గడ్డివాముకు నిప్పు అంటుకోవడంతో ఉవ్వెత్తున ఒక్కసారిగా మంటలు ఎగబడ్డాయి. భీమవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏడీఎఫ్‌వో సూర్యప్రకాశం నేతృత్వంలో సుమారు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ. 50 వేలు ఆస్తినష్టం జరిగినట్టు ఏడీఎఫ్‌వో సూర్యప్రకాశం తెలిపారు.

ఉండిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఉండి, మే13(ఆంధ్రజ్యోతి) : ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం ఉణుదుర్రులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలోని సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, ఆరోగ్య ఉప కేంద్రం, వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ బాబుల ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మంచినీరు అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే పంట కాలువలు కాలుష్యం బారినపడ్డాయని దానిని కాపాడటమే తన లక్ష్యమని, ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. తాగు, సాగునీటికి ఉండి పంటకాలువ ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. అటువంటి దానిని కాలుష్యం బారిన పడటంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారంటూ ఆందోళ వ్యక్తం చేశారు. అత్తగారి ఊరు ఉణుదుర్రులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రమాదేవి దంపతులకు, కుమారుడు భరత్‌లకు ఘన స్వాగతం లభించింది. వారందరికీ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు.

పంటకాలువలను కాలుష్యం చేయొద్దు

సాగు, తాగునీరందించే పంటకాలువను కాలుష్యం చేస్తే సహించేది లేదని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలంతా సహకరించాలన్నారు. చిలకంపాడు లాకు నుంచి చెరుకువాడ బైలాండ్ వరకు ఉండి పంట కాలువలో పెట్టిన మురుగు గొట్టాలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. లేకపోతే అటువంటి వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ఫణిబాబు, మంతెన సాయిలచ్చిరాజు, కన్నెగంటి రూత్‌కళ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.


ఉణుదుర్రులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న రఘురామ


కలెక్టర్‌ను అభినందిస్తున్న కేంద్ర మంత్రి వర్మ

కలెక్టర్‌కు కేంద్ర మంత్రి వర్మ అభినందన

భీమవరం రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి) : రెడ్‌క్రాస్ సంస్థకు అత్యుత్తమ సేవలందించి ఇటీవల గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అభినందించారు. మంగళవారం కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రి శ్రీనివాస వర్మ కలెక్టర్‌కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కలెక్టర్ రెడ్‌క్రాస్ సంస్థకు అత్యుత్తమ సేవలందించి గోల్డ్ మెడల్ పొందడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ నెల 8న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ఈ అవార్డును స్వీకరించడం జిల్లావాసులకు గర్వకారణమన్నారు.తలసేమియా బాధితులకు ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి సేవలందించారన్నారు.

జక్కరంలో వైభవంగా శోభాయాత్ర

కాళ్ళ, మే13(ఆంధ్రజ్యోతి): జక్కరం గ్రామం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. గ్రామంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, శోభాయాత్ర నిర్వహించారు. బుధవారం శివపంచాయతన క్షేత్రంలో ధ్వజ స్తంభం, పరిహార దేవతా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

భానుడి ప్రతాపానికి విలవిల


ఖాళీగా ఉన్న రోడ్లు

పాలకొల్లు అర్బన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : భానుడు మంగళవారం తన ప్రతాపాన్ని చూపించాడు. ఈనెల 25 నుంచి రోహిణీ కార్తె ప్రవేశిస్తుంది. రోహిణి కార్తె రాకముందే 36 డిగ్రీలను మించి ఉష్ణోగ్రతలు నమోదవడంతో వేడి గాలులు, ఉక్కబోతకు ప్రజలు విలవిల్లాడిపోయారు. ఉదయం 10 గంటల నుంచి వేడి గాలులు వీయడంతో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. దీనికి తోడు తరచూ విద్యుత్ కోతలు విధించడంతో పిల్లలు, వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారు.


పూడిక పనులు ప్రారంభిస్తున్న విప్ నాయకర్

పంట కాల్వలను ఆధునీకరిస్తాం

నరసాపురం రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి): పంట కాల్వలను దశల వారీగా ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే, విప్ నాయకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలోని పంట కాల్వల పూడిక పనుల్ని ఆయన ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆధునికీకరణ పనులతో పాటు డ్రెయినేజీల్లో పూడిక పనుల్ని కూడా చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకటనారాయణ, ఏఈ మోహన్, కలవకొలను తాతాజీ, గుబ్బల మార్రాజులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా

నరసాపురం టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కవురు పెద్దిరాజు మాట్లాడుతూ టార్గెట్‌లు పూర్తయ్యాయని రైతు భరోసా కేంద్రాలు, రైస్ మిల్లర్లు సాకుగా చూపి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల వద్దే ధాన్యం ఉంటే నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణం 24గంటల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ ఏవో పెద్దిరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జల్లి రామ్మోహన్‌రావు, టి.సత్యనారాయణ, శ్రీరామచంద్రుడు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, భాస్కర్‌రావు, నరేశ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో హోం మంత్రి అనిత

ఇరగవరం, మే 13(ఆంధ్రజ్యోతి) : తణుకు నియోజకవర్గంలో హోంమంత్రి అనిత సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ వి గ్రహావిష్కరణలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా మంత్రి అనిత, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణలు కలిసి తణుకు, ఇరగ వరం, అత్తిలి మండలాల్లో సుమారు రూ. 4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

● అత్తిలి : అత్తిలిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ తరపున మద్దాల శ్రీనివాస్, దిరిశాల ప్రభాకరరావు వారిని స త్కరించి స్వామివారి చిత్రపటాలను బహూకరించారు. అనంతరం అత్తిలి మండలం పాలూరులో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్‌ను మంత్రి ప్రారంభించారు. అత్తిలిలో బీసీ సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి అనిత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్, టీడీపీ నాయకులు దాసం బాబ్జి, మెంతు రాజ్‌కుమార్, నీతిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన దాసం ప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు, బీజేపీ మండలాధ్యక్షుడు ఎం. నాగబాబు, ఎస్‌సి సెల్ నాయకుడు టి శ్రీను, అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కె.ఇల్లిందలపర్రులో మాట్లాడుతున్న మంత్రి అనిత

15న కోకో రైతుల ఆందోళన

తాడేపల్లిగూడెం రూరల్, మే13 (ఆంధ్రజ్యోతి): కోకో పంటకు అంతర్జాతీయ మద్దతు ధర ఇవ్వడానికి కంపెనీలు ముందుకు రాకపోవడం మన ప్రాంత రైతులపై వారికున్న చిన్నచూపుకు నిదర్శనమని కోకోరైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోళ్ల వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆందోళన చేపట్టారు. కోకో రైతులపై కంపెనీల చిన్నచూపుకు నిరసనగా ఏలూరులోని మాండలిస్ కంపెనీ వద్ద ఈ నెల 15న ధర్నా నిర్వహిస్తున్నామని రైతులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమాటి విశ్వేశ్వరావు, నాయకులు సూర్పన రామకృష్ణ, వట్టి కూటి రమేష్, యెలిశెట్టి సోమరాజు పాల్గొన్నారు.

వేల్పూరులో భారీ అన్న సమారాధన

తణుకు రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి) : వేల్పూరు గ్రామంలో ఉన్న శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో వేల్పూరు పరిశర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ వీ కృష్ణవేణి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి సునంద, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వంతెనకు మరమ్మతులు



పెనుగొండ, మే 13(ఆంధ్రజ్యోతి) : పెనుగొండ - మార్టేరు రోడ్డులో ఉన్న వంతెనకు 12 రోజులుగా మర మ్మతులు జరుగుతున్నాయి. కాకిలేరు వెళ్లే రోడ్డులో ఉన్న ఈ వంతెన పూర్తిగా పాడవడంతో గతంలో జరిగిన సమావేశంలో పవన్ పేషీ అధికారుల దృష్టికి తీసుకెళ్లా రు. సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన పైవోవర్ వంతెన కావడంతో పూర్తిగా పాడైంది. ఊచలు పైకిలేచి, గోతు లు పడి అధ్వానంగా మారింది. ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో వంతెనకు మర మ్మతులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికే పెనుగొండ - మార్టేరు రోడ్డును పూర్తిగా మూసివేసి పనులు చేస్తున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడా లని వాహన చోదకులు పేర్కొంటున్నారు.


పుష్పగుచ్ఛం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

కమిషనర్ అంజయ్యకు అభినందనలు

నరసాపురం టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి):ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మునిసిపాల్టీని అభివృద్ధి పథంలో నడపడంతో కమిషనర్ అంజయ్యకు గ్రేడ్ 1కు పదోన్నతి లభించిందని సచివాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. జోసెఫ్ కిశోర్, మండలాధ్యక్షులు మదన్ మోహన్‌లు అన్నారు. ఈ మేరకు అంజయ్యకు మంగళవారం సచివాలయ సంఘ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు విజయసుధా, ఎన్.అశోక్ రాయుడు, టి.ఎ.రవికుమార్, సత్యానంద, ఎ.సత్యనారాయణ, జి.త్రినాథ్, జి.అనిల్ కుమార్, జి.హరినాథ్ పాల్గొన్నారు.


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ఆరిమిల్లి, టీడీపీ జిల్లా అధ్యక్షులు రామరాజు

అత్తిలి ఎంపీపీ ఎన్నిక ఇక లాంఛనమే

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

అత్తిలి, మే 13(ఆంధ్రజ్యోతి): అత్తిలి ఎంపీపీ స్థానం కూటమి ప్రభుత్వం కైవశం చేసుకోవడం ఇక లాంఛనమే అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నుంచి ము గ్గురు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరారు. ఈ మేరకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 19న ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరినట్లు చెప్పారు. మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షులు, ఈడూరు ఎంపీటీసీ సభ్యులు సుంకర నాగేశ్వరరావుతో పాటు ఉనికిలి ఎంపీటీసీ సభ్యులు ముదునూరి దుర్గా భవాని, పాలూరు ఎంపీటీసీ సభ్యులు శిరగడం విష్ణు మూర్తిలు పార్టీలో చేరినట్లు తెలిపారు. గతంలో ఉన్న ఏడుగురు ఎంపీటీసీ సభ్యులతో కలిపి ఇప్పటి వరకూ పది మంది ఎంపీటీసీ సభ్యుల బలం కూటమికి ఉందన్నారు.మరో రెండు రోజుల్లో మరికొందరు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్ ఉన్నారు.


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ ప్రతినిధులు

లయన్స్ క్లబ్ చైర్ పర్సన్లకు శిక్షణ

పాలకొల్లు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ రిజియన్ చైర్ పర్సన్స్, జోన్ చైర్ పర్సన్ల శిక్షణ తరగతులు రెండ్రోజుల పాటు నిర్వహించినట్టు సెమినార్ గవర్నర్ 316జి ఎలక్ట్ ఎస్‌వీఎస్ పాపారావు నాయుడు మంగళవారం తెలిపారు. దిండిరిసార్ట్‌లో జరిగిన శిక్షణ తరగతులను పీఎంజేఎఫ్ వెల్లంకి సత్య స్వరూప్ అధ్యక్షతన జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా కార్యక్రమాలు నిర్వహణ, విధి విధానాలపై సీనియర్లు వివరించారన్నారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్లు సి.హెచ్.సత్యనారాయణ మూర్తి(బాబ్జీ), ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, గవర్నర్ కాకరాల వేణుబాబు, ఈపూరి సత్యనారాయణ, డివిఎస్ రాజు, మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ ఎలక్ట్ మేకా శ్రీరామ్ సురేష్, ఎం.ఉపేంద్ర పాల్గొని వివిధ అంశాలపై ప్రసగించారు.

త్రీడీ టెక్నాలజీ నైపుణ్యాలను పెంచుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్,మే13(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు త్రీడీ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి అన్నారు. ఏపీ నిట్ లో 8,9,10 వ తరగతి విద్యార్థులకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా : వలవల బాబ్జీ

తాడేపల్లిగూడెం అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి) : కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర భవన, ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. బాబ్జీకి పదవి వచ్చినందుకు మంగళవారం టీడీపీ పట్టణ కార్యాలయం వద్ద బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీతో సహా పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు అభినందనలు తెలిపారు.


బాబ్జీని సన్మానిస్తున్న తాతాజీ

సీబీఎస్ఈలో నూరుశాతం ఉత్తీర్ణత

నరసాపురం, మే 13(ఆంధ్రజ్యోతి): టెన్త్, ఇంటర్ సీబీఎస్ఈ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. పట్టణ, మండలంలోని ప్రైవేట్, పబ్లిక్ స్కూళ్లలో టెన్త్ పరీక్షలను 180 మంది రాశారు. వీరంతా ఉత్తీర్ణత సాధించారు. మొదటి ర్యాంకు ఇవాన్ 539 మార్కులు టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. ఆ తరువాత అఖిల్ వర్మ 537, హర్షత్ 534 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాలు కూడా నూరుశాతం వచ్చాయి. 60 మంది విద్యార్థులు రాయాగా అంతా ఉత్తీర్ణత సాధించారు.

చేపల మేత ఉన్న పాక దగ్ధం

పెంటపాడు, మే 13(ఆంధ్రజ్యోతి) : షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో పడమరవిప్పర్రుకు చెందిన మజ్జి రాంబాబు చేపల చెరువు వద్ద ఉన్న పాక పూర్తిగా దగ్ధమైంది. మంగళవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో తాటాకు గుడిసెలోని రెండు మోటర్లు, 30 బస్తాల చేపల మేత, చేపలను తూచే కాటా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల నష్టం కలిగినట్టు బాధితుడు రాంబాబు తెలిపాడు.

మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యుడు బాలాజీ మృతి



పాలకొల్లు అర్బన్, మే 13 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు పప్పుల బాలాజీ (58) సోమవారం రాత్రి అస్వస్థతతో మరణించారు. బాలాజీకి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. బాలాజీ మృతి పట్ల మాస్టర్ ప్రింటర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు కాగిత సూర్యనారాయణ, వినుకొండ కాశీ, నాయుడు, భవానీ శ్రీను, గెద్ద పెద్దిరాజు, అల్లం హరి, బి.దుర్గా ప్రసాద్, అత్తిలి రామనరసింహం, వంశీ శర్మ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. బాలాజీ మృతికి మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఒకపూట తమ సంస్థలకు సెలవు ప్రకటించారు.

చిన్నారులకు వేసవి శిక్షణ

ఆకివీడు, మే 13(ఆంధ్రజ్యోతి) : వేసవి శిక్షణ శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పతంజలి యోగారోగ్య కేంద్రం నిర్వాహకుడు, డాక్టర్ బలరామ్ ప్రతాప్ కుమార్ అన్నారు. మంగళవారం పతంజలి యోగారోగ్య కేంద్రంలో 12వ రోజు పలు అంశాలపై చిన్నారులకు శిక్షణనిచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కుంకట్ల సత్యనారాయణ, యోగాసనాచార్య కందుల సత్యనారాయణ ఉన్నారు.

సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి..

అత్తిలి : విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని రిటైర్డ్ గ్రంథపాలకుడు గంధం శేషవేంద్రరావు కోరారు. అత్తిలి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు సెల్‌ఫోన్ వాడకం వాల్ల కలిగే లాభ నష్టాలను తెలిపారు. రిసోర్స్‌పర్సన్ ఎస్ సుబ్బయ్య కథల పుస్తకాలను చదివించారు. ఎన్ దుర్గా ప్రసాద్, రంగినీడి దానకృష్ణ, ఎం.శ్రీదేవి, వెంకటేశ్వరరావు, గ్రంథాలయాధికారి డి.కృష్ణారావు పాల్గొన్నారు.

రైతులకు డీలర్లు సలహాలివ్వాలి

పెనుమంట్ర, మే 13(ఆంధ్రజ్యోతి): ఎరువుల డీలర్లు ఫీల్డ్‌కి వెళితే రైతులకు మంచి సలహాలు అందజేయవచ్చని డీఏవో జెడ్ వెంకటేశ్వరరావు అన్నారు. డీలర్ల అవగాహన సదస్సును ఏడీఏ హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డీఏవో మాట్లాడుతూ రైతులకు సూచించాల్సిన సలహాలను వివరించారు. మార్టేరులోని ఫెసిలిటేటర్ డి.జాన్సన్ ఎరువులు, పురుగు మందులపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యు. జయకుమార్, ఏడీఆర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు

వేడుకగా అమ్మవార్ల జాతర

ఆచంట, మే 13(ఆంధ్రజ్యోతి) : కొడమంచిలిలో కొలువైన శ్రీవనుమలమ్మ, అంకాలమ్మ, మావుళ్ళమ్మ అమ్మవార్ల జాతర సోమవారం రాత్రి వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా గరగనృత్యాలు, తీన్‌మార్ డప్పులు, బాణా సంచా కాల్పులు, సన్నాయిమేళాలు, వివిధ రకాల బుట్టబొమ్మలు, డ్యాన్సులతో పాటో గరగ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొనగా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వేడుకగా అంకాలమ్మ జాతర


తాడేపల్లిగూడెం రూరల్, మే13 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో గ్రామదేవత అంకాలమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద గరగల ఊరేగింపు, కోలాట నృత్యాలు వేడుకగా సాగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రీసర్వే త్వరగా పూర్తి చేయాలి

మొగల్తూరు, మే13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చేపట్టిన రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో దాసి రాజు ఆదేశించారు. మండలంలోని కెపిపాలెం గ్రామంలో చేపట్టిన రీ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీ సర్వేలో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ సర్వేయర్ ధనరాజు, డిటి నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఆర్ఐ నిరంజన్ పాల్గొన్నారు.

సైనికులకు విజయం చేకూరాలి

పెంటపాడు, మే 13(ఆంధ్రజ్యోతి) : మన సైనికులకు విజయం చేకూరాలని ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. మంగళవారం తమిళనాడు స్వామి మలై లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ దేశానికి, సైనికులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.


జాతీయ జెండాతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి







ఉండిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఉండి, మే13(ఆంధ్రజ్యోతి) : ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామకృష్ణరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం ఉణుదుర్రులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలోని సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, ఆరోగ్య ఉప కేంద్రం, వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ బాబుల ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ పూర్తి స్థాయిలో మంచినీరు అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే పంట కాలువలు కాలుష్యం బారినపడ్డాయని దానిని కాపాడటమే తన లక్ష్యమని, ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. తాగు, సాగునీటికి ఉండి పంటకాలువ ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. అటువంటి దానిని కాలుష్యం బారిన పడటంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారంటూ ఆందోళ వ్యక్తం చేశారు.ఉండి పంట కాలువల ప్రక్షాళనకు పూనుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రఘురామకృష్ణరాజు సతీమణి రమాదేవి, కుమారుడు భరత్‌లతో పాటు ఎంపీపీ ఇందుకూరి హరిబాబు, జనసేన ఇన్‌చార్జి జుత్తుగ నాగరాజు, టీడీపీ గ్రామాధ్యక్షుడు బండారు వీరరాఘవులు, సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ అల్లూరి మాధవి, టీడీపీ మండలాధ్యక్షుడు కరిమెరక నాగరాజు, మాంద్రు ఆనంద్ కుమార్‌లు పాల్గొన్నారు.



ఉణుదుర్రులో సీసీ రోడ్లు ప్రారంభిస్తున్న రఘురామ

అత్తగారి ఊర్లో ఘన స్వాగతం

అత్తగారి ఊరు ఉణుదుర్రులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రమాదేవి దంపతులకు, కుమారుడు భరత్‌లకు ఘన స్వాగతం లభించింది. పూల మాలలు, జల్లుతో నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొనగా వారందరికీ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు.

పంటకాలువలను కాలుష్యం చేయొద్దు

సాగు, తాగునీరందించే పంటకాలువను కాలుష్యం చేస్తే సహించేది లేదని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలంతా సహకరించాలన్నారు. చిలకంపాడు లాకులు నుంచి చెరుకువాడ టైలాండ్ వరకు ఉండి పంటకాలువలో పెట్టిన మురుగు గొట్టాలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. లేకపోతే అటువంటి వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ఫణిబాబు, మంతెన సాయిలచ్చిరాజు, కన్నెగంటి రూత్‌కళ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా అంకాలమ్మ జాతర

తాడేపల్లిగూడెం రూరల్, మే13 (ఆంధ్రజ్యోతి): తా డేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో గ్రామదేవత అంకాలమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ మేరకు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద గరగల ఊరేగింపు, కోలాట నృత్యాలు వేడుకగా సాగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పాత మద్యం కేసులో ఐదుగురి బైండోవర్

భీమవరం క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పాత మద్యం కేసుల్లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను భీమవరం తహసీల్దార్ వారి వద్ద బైండోవర్ చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పాలపర్తి జోగయ్య, నేతిపూడి నానిబాబు, రాట్నాల సూర్యావతి, వీరమల్లు భాస్కరరావు, సీహెచ్.శ్యామ్‌సన్ అను వారు ఉన్నారు. ఏడాది కాలపరిమితిలో మరోసారి ఎక్సైజ్ నేరం చేసి దొరికిన యెడల లక్ష రూపాయలు జరిమానా కట్టాలని ఆదేశించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి సమక్షంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఏలూరు వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భీమవరం పరిధిలో పట్టుబడిన మద్యం సీసాలను భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశామని సీఐ కె.బలరామరాజు తెలిపారు.

ఢిల్లీ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఆరోపణల వెల్లువ

పాలకోడేరు, మే 13(ఆంధ్రజ్యోతి): గొల్లలకోడేరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారావుపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు ఒకరు తన కుమార్తెపై ప్రిన్సిపాల్ కృష్ణారావు అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా అత్యాచారానికి ప్రయత్నించాడని, అతడిపై పోక్సో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశాడు. మంగళవారం భీమవరం పట్టణానికి చెందిన జవ్వాది రమేష్ తన ఇద్దరు కుమారులను ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఏడాదికి రెండు లక్షలు చొప్పున ఫీజు కట్టే విధంగా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుకుని ప్రతి ఏడాది ఫీజు కట్టినప్పటికీ తనకు ఏ విధమైన రసీదు ఇవ్వలేదన్నారు. రెండు నెలల క్రితం స్కూల్‌కి వెళ్లగా ప్రిన్సిపాల్ కృష్ణారావు తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్ స్కూల్‌కి చీఫ్‌గా ఉన్నానని, అందువల్ల పదో తరగతి ప్రశ్నపత్రం తనకు ముందు రోజు వస్తుందని, మీ అబ్బాయికి ఎక్కువ మార్కులు వచ్చేలా చేస్తానని, దానికి కొంత డబ్బులు కట్టాలని చెప్పగా దానికి ఒప్పుకోలేదన్నారు. ఈనెల 9న స్కూల్ పునఃప్రారంభం విషయాన్ని తెలుసుకుందామని స్కూల్‌కి వెళ్లగా ప్రిన్సిపాల్ రావడం లేదని, అంతేకాకుండా ఇప్పటివరకు మీ అబ్బాయికి సంబంధించిన ఫీజు కట్టలేదని యాజమాన్యం తెలిపిందన్నారు. తిరిగి వస్తుండగా ప్రిన్సిపాల్ ఎదురుకావడంతో ఫీజుకు సంబంధించి నిలదీయగా తనకు, స్కూల్‌కు ఏవిధమైన సంబంధం లేదని చేతనైన పని చేసుకోమని దురుసుగా ప్రవర్తించాడు. ఇద్దరి పిల్లల ఫీజుకు సంబంధించి ఐదేళ్లకు రూ.పది లక్షలు కట్టానని, ఫీజు డబ్బులు స్కూల్ యాజమాన్యానికి చెల్లించకుండా ప్రిన్సిపాల్ సొంతంగా వాడుకున్నట్టు తెలిసిందని, తగిన విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టరకు వినతి పత్రం అందజేశారు.

18న జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష

భీమవరం రూరల్ : పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం డీఎన్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 18న 70 మంది జేఈఈ అడ్వాన్స్ పరీక్ష రాయనున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు, 21, 22,23,24,26,27తేదీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈఏపీ సెట్ పరీక్ష కేంద్రాలు ఇలా.. భీమవరం పట్టణంలో ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. తాడేపల్లిగూడెంలో శశి ఇంజనీరింగ్ కళాశాల, వాసవీ ఇంజనీరింగ్ కళాశాల, నరసాపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఈఏపీసెట్ నిర్వహిస్తారు.

కొత్తగా.. మరింత చేరువగా..

» ఉమ్మడి పశ్చిమ జిల్లాలో 9 రకాల బడులకు తుదిరూపు !

ఏలూరు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలలను పునర్వ్యవస్థీకరిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు మంగళవారం విడుదల చేసిన జీవోలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తొమ్మిది రకాల బడులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పుడున్న 2,921 పాఠశాలల్లో ఏ ఒక్కటీ మూసేయకుండానే అన్నింటినీ కొనసాగిస్తూ కొత్త బడులను ప్రారంభిస్తుండడం విశేషం. విద్యాహక్కు చట్టం నిబంధనలకు లోబడి నూతన పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు గత కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు, విస్తృత చర్చలు, సమావేశాలు, కూడికలు, తీసివేతల కసరత్తు తర్వాతే నూతన పాఠశాలలపై నిర్ణయానికి వచ్చారు. దీని కనుగుణంగానే పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రామాణికంగా తీసుకుని కొత్త బడులకు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులను హేతుబద్ధీకరణ విధానం ద్వారా సర్దుబాటుచేసే ప్రక్రియను దాదాపు ఓ కొలిక్కి తెచ్చేందుకు జిల్లా విద్యాశాఖ ముమ్మర కసరత్తుచేస్తోంది. కొత్త బడుల ఉత్తర్వులపై డీఈవో వెంకటలక్ష్మమ్మ మంగళవారం రాత్రి వివరణ ఇస్తూ 'నూతన బడులకు ఉపాధ్యాయుల సర్దుబాటు మరో రెండురోజుల్లో పూర్తవుతుంది. మొత్తంమీద టీచర్ల బదిలీల షెడ్యూలు విడుదలయ్యే నాటికి పాఠశాలల వారీగా సర్దుబాటు పూర్తిచేస్తాం.' అని వివరించారు.











బాబ్జీని సన్మానిస్తున్న తాతాజీ

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా : బాబ్జీ

తాడేపల్లిగూడెం అర్బన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తానని రాష్ట్ర భవన, ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జీ అన్నారు. బాబ్జీకి పదవి వచ్చినందుకు మంగళవారం టీడీపీ పట్టణ కార్యాలయం వద్ద బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీతో సహా పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు అభినందనలు తెలిపారు.





శాస్త్రోక్తంగా..శ్రీచక్రవార్యుత్సవం

కాళ్ళ,మే 13 (ఆంధ్రజ్యోతి): కాళ్లకూరులో ఉన్న స్వయంభూ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పద్మావతీ సరోవరంలో చక్రస్నానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కాళ్ళ ఎస్‌ఐ ఎన్.శ్రీనివాసరావు దంపతులు స్వామి అమ్మవార్లకు వసంతోత్సవం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎం.అరుణ్‌కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు.

చిన వెంకన్న క్షేత్రంలో..

ద్వారకాతిరుమల, మే 13 (ఆంధ్రజ్యోతి): ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి వైశాఖ మాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో విశేష కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం శ్రీచక్రవార్యుత్సవం ఆలయ యాగశాల ప్రాంగణంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ఆవరణలో శ్రీవారు, అమ్మవార్లు, చక్రపెరుమాళ్లను ఒక వేదికపై ఉంచి పూజలు చేశారు. సుగంధ ద్రవ్యాలు, పంచపల్లవులు, శ్రీచందనం, పసుపు, మంత్రపూత జలంతో శ్రీచక్ర స్వామిని అభిషేకించారు. చక్రపెరుమాళ్లను శిరస్సుపై ఉంచి అర్చకులు పలువురికి స్నానం చేయించారు. పూర్ణాహుతి హోమం నిర్వహించారు. సాయంత్రం సర్వాది దేవతలకు ఉద్వాసనగా ధ్వజావరోహణ జరిగాయి. ఉభయ నాంచారులతో చిన్నతిరుమలేశుడు మంగళవారం ఉదయం తిరువీధుల్లో అట్టహాసంగా ఊరేగారు. తొళక్క వాహనంపై శ్రీచక్రపెరుమాళ్ళు, ఉభయదేవేరులతో చిన వెంకన్నను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం సన్నాయి వాయిద్యాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ క్షేత్ర తిరువీధుల్లో ఊరేగించారు.



కాళీయమర్దనుడిగా శ్రీవారు

కాళీయమర్ధనుడిగా శ్రీవారు మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. కాళింది మడుగున కాళీయుడనే విషసర్పం మదాన్ని అణిచివేసే విధంగా ఉన్న ఈ అలంకారం భక్తజనులకు నేత్రపర్వమైంది. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



కాళ్లకూరులో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వేదసభ

హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని ఆలయ అర్చకులు ఉద్బోధించారు. చిన వెంకన్న ఆస్థానంలో మంగళవారం సాయంత్రం వేదసభ నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై ఉంచి ప్రత్యేక అలంకారాలు చేశారు. వేదికపై అర్చకులు వారికి ఎదురుగా పండితులు, అధికారులు, ఆగమ విద్యార్థులు కొలువుతీరారు. కల్యాణ మూర్తులను కీర్తిస్తూ మంత్రోచ్ఛరణలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు, అధికారులను ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి అలహసింగరా చార్యులు సత్కరించారు.

భీమవరం ప్రభుత్వాసుపత్రికి కొత్త వెలుగు

ఫ్యాన్లు, లైట్లు కొత్తవి ఏర్పాటు

గత ప్రభుత్వంలో మరమ్మతులకు గురైనా పట్టించుకోని అధికారులు

భీమవరం క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి) : భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి కొత్త రూపు సంతరించుకుంటుంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఆసుపత్రి అభివృద్ధిని కుంటుపడేలా చేయడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు అనేక అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాలోని ఎంతో పేరుగాంచిన భీమ వరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం 300 నుంచి 400 వరకు ఓపీ రోగులు వస్తూ ఉంటారు. అలాగే ఆసుపత్రిలో 60 నుంచి 70 మంది వరకు వైద్యం పొందుతూ ఉంటారు. అలాంటి పేరున్న ఆసుపత్రిలో సేవలు అంతంత మాత్రంగా ఉండటంతో అధికారులు దృష్టి పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో మూలనపడ్డ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, సీసీ కెమెరాలు వంటివి తొలగించి వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటుకు సన్నద్ధమయ్యారు. ఆ కోణంలోనే భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి 250 ట్యూబ్‌లైట్లు, 100 ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులుగా ఆ పనులు కొనసాగుతున్నాయి. గతంలో రోగులు సరైన ఫ్యాన్లు, లైట్లు లేక అవస్థలు పడేవారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఫ్యాన్లు తిరగకపోవడంతో అసహనం వ్యక్తం చేసేవారు. ఇప్పుడు ఫ్యాన్లు ఏర్పాటు వల్ల కొంత వరకు అవస్థలు తప్పుతాయని అంటున్నారు.



ఫ్యాన్లు బిగిస్తున్న ఎలక్ట్రీషియన్లు

అభివృద్ధి కమిటీ ఏర్పాటయ్యేనా..?

గత తెలుగు దేశం ప్రభుత్వంలో 2014 నుంచి 2019 వరకు అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి ఆసుపత్రిలో కావలసిన వసతులు, వాటికి రావలసిన నిధులు, పలు అంశాలపై కమిటీ చర్చించి తీర్మానాలు చేసేది. తద్వారా ఆ నివేదికను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళి ఎంతో కొంత ఆసుపత్రికి మేలు జరిగే విధంగా కృషి చేసేవారు.2019 నుంచి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి కమిటీ అనేది లేకుండాపోయింది. ఏదో ఏర్పాటు చేశామన్న చందాన కమిటీ ఏర్పాటు చేశారు తప్ప ఒక్క సమావేశం కూడా లేకపోవడంతో ఆసుపత్రి అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి కమిటీ ఉంటే నెలకు రెండు నుంచి మూడుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఆసుపత్రికి కావలసిన పరికరాలు ఏర్పాటు చేసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు ఏడాది కావస్తున్నా కూడా ఇప్పటివరకు అభివృద్ధి కమిటీ ఏర్పాటు కాకపోవడంపై పలువురు నుంచి ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.



లైట్ల ఏర్పాటు

చిన్నారులకు వేసవి శిక్షణ

ఆకివీడు, మే 13(ఆంధ్రజ్యోతి) : వేసవి శిక్షణ శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పతంజలి యోగారోగ్య కేంద్రం నిర్వాహకుడు, డాక్టర్ బలరామ్ ప్రతాప్ కుమార్ అన్నారు. మంగళవారం పతంజలి యోగారోగ్య కేంద్రంలో 12వ రోజు పలు అంశాలపై చిన్నారులకు శిక్షణనిచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కుంకట్ల సత్యనారాయణ, యోగాసనాచార్య కందుల సత్యనారాయణ ఉన్నారు.

సరస్వతి నదీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

నరసాపురం టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి): సరస్వతి నదీ పుష్కరాల నేపథ్యంలో ఈనెల 19 నుంచి 23 వరకు యాత్రికులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ సుబ్బన్నరెడ్డి తెలిపారు. కాళేశ్వరం దగ్గర ఉన్న సరస్వతీ నదీ ప్రదేశంలో గోదావరి ప్రాణహిత నదులు సంగమం జరిగే ప్రాంతంలో సరస్వతీ నది త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయాలనుకునే భక్తులు డిపోను సంప్రదించవచ్చన్నారు. 60 మంది భక్తులుంటే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. భద్రాచలం, మల్లూరు, మేడారం, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి మార్గాల గుండా బస్సు వెళ్తుందన్నారు. ఒక్కొక్కరికి టిక్కెట్ ధర రూ.3,900గా నిర్ణయించామని, వివరాలకు(73829 08122, 99592 25486) సంప్రదించాలని డీఎం కోరారు.

కలెక్టర్‌కు కేంద్ర మంత్రి వర్మ అభినందన



భీమవరం రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి) : రెడ్‌క్రాస్ సంస్థకు అత్యుత్తమ సేవలందించి ఇటీవల గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అభినందించారు. మంగళవారం కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రి శ్రీనివాసవర్మ కలెక్టర్‌కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కలెక్టర్ రెడ్‌క్రాస్‌సంస్థకు అత్యుత్తమ సేవలందించి గోల్డ్ మెడల్ పొందడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ నెల 8న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ఈ అవార్డును స్వీకరించడం జిల్లావాసులకు గర్వకారణమన్నారు.తలసేమియా బాధితులకు ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి సేవలందించారన్నారు.

రీసర్వే త్వరగా పూర్తి చేయాలి

మొగల్తూరు, మే13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చేపట్టిన రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో దాసి రాజు ఆదేశించారు. మండలంలోని కెపిపాలెం గ్రా మంలో చేపట్టిన రీ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీ సర్వేలో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో తహ సీల్దార్ కె.రాజ్ కిషోర్ సర్వేయర్ ధనరాజు, డిటి నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఆర్‌ఐ నిరంజన్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

తణుకు రూరల్, మే 13(ఆంధ్రజ్యోతి) :కిశోరి బాలికలు బాల్య వివాహాల పట్ల అవగాహనతో మెలగాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంకటలక్ష్మీ తెలిపారు. మంగళవారం కిశోరి బాలికల వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా దువ్వ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాటాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు

తణుకు : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో మంగళవారం వృద్ధులకు ఉచిత వైద్య సేలందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్. బి.రమేశ్ చంద్రబాబు వృద్ధులకు బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కాయల నాగేశ్వరరావు, జాల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ, ఇవటూరి లక్ష్మణరావు పాల్గొన్నారు.


వేడుకగా అమ్మవార్ల జాతర


ఆచంట, మే 13(ఆంధ్రజ్యోతి) : కొడమంచిలిలో కొలువైన శ్రీవనుమలమ్మ, అంకాలమ్మ, మావుళ్లమ్మ అమ్మవార్ల జాతర సోమవారం రాత్రి వేడుకగా జరిగింది. గరగనృత్యాలు, తీన్‌మార్ డప్పులు, బాణా సంచా కాల్పులు, సన్నాయిమేళాలు, వివిధ రకాల బుట్టబొమ్మలు, డ్యాన్సులతో గరగ మహోత్సవం జరిగింది.
















జక్కరంలో భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం


ఆలయం ఆవరణలో ఉన్న శివుని విగ్రహం

రామలింగేశ్వర స్వామికి నిత్య పూజలు

జక్కరం గ్రామానికి ఆధ్యాత్మిక శోభ

కాళ్ళ, మే 13(ఆంధ్రజ్యోతి): జక్కరం గ్రామం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. గ్రామంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ పంచాయతన క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్ర చేపట్టారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజలు, హోమాలు, వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, దీక్షాధారణ, కంకణ ధారణ, వేద స్వస్తి, ఆలయశాలా ప్రదక్షిణ తదితర ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమశాలలో ఆలయంలో ప్రతిష్ఠించే ఉత్సవ విగ్రహాలను భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేశారు. అదేవిధంగా బుధవారం ఉదయం 9.20 గంటలకు త్రయాహ్నిక దీక్షతో శైవాగమ శాస్త్ర ప్రకారం పునః నిర్మాణ ఆలయంలో శ్రీరాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీవిఘ్నేశ్వర స్వామి, శ్రీసూర్యనారాయణమూర్తి, శ్రీ విష్ణుమూర్తి సహిత శివపంచాయతన క్షేత్రంలో ధ్వజస్తంభం, పరిహార దేవతా విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వారు తెలిపారు. గ్రామ పెద్దలు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాతపాటి వాసు, నంద్యాల రామరాజు, పాతపాటి యుగంధర్ వర్మ, ఆలయ ఛైర్మన్ నంబూరి సతీష్, పాతపాటి మురళీ రామరాజు, వేగేశ్న సూర్యనారాయణరాజు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో హోం మంత్రి అనిత

ఇరగవరం, మే 13(ఆంధ్రజ్యోతి) : తణుకు నియోజకవర్గంలో హోంమంత్రి అనిత సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా మంత్రి అనిత, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణలు కలిసి తణుకు, ఇరగ వరం, అత్తిలి మండలాల్లో సుమారు రూ. 4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

● అత్తిలి : అత్తిలిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ తరఫున మద్దాల శ్రీనివాస్, దిరిశాల ప్రభాకరరావు వారిని సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహూకరించారు. అనంతరం అత్తిలి మండలం పాలూరులో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్‌ను మంత్రి ప్రారంభించారు. అత్తిలిలో బీసీ సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి అనిత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్, టీడీపీ నాయకులు దాసం బాబ్జి, మెంతు రాజ్‌కుమార్, నీతిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన దాసం ప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు, బీజేపీ మండలాధ్యక్షుడు ఎం. నాగబాబు, ఎస్సీ సెల్ నాయకుడు టి శ్రీను, అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కె.ఇల్లిందలపర్రులో మాట్లాడుతున్న మంత్రి అనిత

త్రీడీ టెక్నాలజీ నైపుణ్యాలను పెంచుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్,మే13(ఆంధ్రజ్యోతి) : విద్యా ర్థులు త్రీడీ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి అన్నారు. ఏపీ నిట్‌లో 8,9,10 వ తరగతి విద్యార్థులకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు.

15న కోకో రైతుల ఆందోళన

తాడేపల్లిగూడెం రూరల్, మే13 (ఆంధ్రజ్యోతి): కోకో పంటకు అంతర్జాతీయ మద్దతు ధర ఇవ్వడానికి కంపెనీలు ముందుకు రాకపోవడం మన ప్రాంత రైతులపై వారికున్న చిన్నచూపుకు నిదర్శనమని కోకోరైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోళ్ల వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆందోళన చేపట్టారు. కోకో రైతులపై కంపెనీల చిన్నచూపుకు నిరసనగా ఏలూరులోని మాండలిస్ కంపెనీ వద్ద ఈ నెల 15న ధర్నా నిర్వహిస్తున్నామని రైతులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమాటి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.







IN THE COURT OF III ADDITIONAL DISTRICT JUDGE : BHIMAVARAM.

A.S.No.31/2024

Between:

1.KANDIKATLA LAZAR@ BULLIAH (DIED) & ANR ..Appellant

and

1.KANDIKATLA YOHAN(DIED)& 11 Ors ..Respondents

11th Respondent Address : R-11 Jalli Suhashini W/o. Ganesh Prasad D/o. Late Kandikatla Chanti Babu,D.No.11-13-27, K.K. Street, 12th ward, Gunupudi,Bhimavaram-1

మీపై దాఖలు చేసిన అప్పీల్ లో మీరు 11వ రెస్పాండెంట్ అయ్యివుండి కోర్టు వారు జారీ చేసిన నోటీసులు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున ది.11.07.2025 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు.

Advocate for Petitioner
Vundavalli Satyanarayana Murthy
B.Com.I.R.P.M., B.L.,
Advocate,Bhimavaram -1

Bhimavaram
12.05.2025

ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా

నరసాపురం టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సీపీ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కవురు పెద్దిరాజు మాట్లాడుతూ టార్గెట్‌లు పూర్తయ్యాయని రైతు భరో సా కేంద్రాలు, రైస్ మిల్లర్లు సాకుగా చూపి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నా రు. రైతుల వద్దే ధాన్యం ఉంటే నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణం 24గంటల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆనంతరం కార్యాలయ ఏవో పెద్దిరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జల్లి రామ్మోహన్‌రావు, టి.సత్యనారాయణ, శ్రీరామచంద్రుడు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

శ్రీ వీరపేరంటాలు అమ్మవారి దేవస్థానం,
వెలివర్రు గ్రామం, ఉండి మండలం, ప.గో. జిల్లా
లైసెన్సు హక్కుల టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, వెలివర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరపేరంటాలు అమ్మవారి దేవస్థానం నందు దిగువ వివరించిన ప్రకారము లైసెన్సు హక్కులను యిచ్చుటకు ది.29-05-2025 గురువారం ఉదయం గం.10-00లకు సదరు దేవాలయం ఆవరణలో దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో టెండరు-కమ్-బహిరంగ వేలం ద్వారా పాటలు జరుపబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

క్ర.సం	పాట పెట్టబడు లీజు/లైసెన్సు వివరము	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	శ్రీ అమ్మవారు దేవాలయములో భక్తులచే అమ్మవారికి సమర్పించబడు చీరలు, రవికల గుడ్డలు ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము ప్రోగుచేసుకునే హక్కునకు గాను	10,000/-
2.	శ్రీ అమ్మవారు దేవాలయము వద్ద (దేవస్థానం ప్రాంగణములో) ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము తాత్కాలిక షాపు ఏర్పాటు చేసుకొని కొబ్బరికాయలు, అరటిపండ్లు, తాళ్ళు తాయీదులు (రక్షా బంధనములు) విక్రయించుకొను హక్కునకు గాను	10,000/-
3.	శ్రీ అమ్మవారి యొక్క చెరువుగట్లు మరియు ఆవరణ గట్లు పైనగల కొబ్బరిచెట్లు ఫలసాయమును ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు అగు ఒక సంవత్సర కాలము అనుభవించు హక్కునకు గాను	2,000/-
4.	శ్రీ అమ్మవారి దేవాలయములో భక్తులచే సమర్పించబడు కొబ్బరికాయలు కొట్టగా వచ్చు సగభాగం (చెక్కలు) ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము ప్రోగుచేసుకునే హక్కునకు గాను	10,000/-
5.	శ్రీ అమ్మవారి దేవాలయం ప్రాంగణములో దేవస్థానము వారు నిర్మించిన పోటీ షామియానా పందిరి వేసుకునే హక్కునకు గాను ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము షామియానా పందిళ్లు, వంటపాత్రలు, భోజనం టేబుల్స్ మరియు కుర్చీలు అద్దెకు ఇచ్చుకునే లైసెన్సు హక్కునకు గాను	10,000/-

● పాట షరతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకోనవలెను.


వెలివర్రు
తేది.13.05.2025 కార్యనిర్వహణాధికారి, సెల్ : 99084 19257

అవార్డు గ్రహీత వెంకట రత్నంకు అభినందనలు

పాలకొల్లు అర్బన్, మే 13(ఆంధ్రజ్యోతి) : మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ జా తీయ మెమోరియల్ అవార్డును అందుకున్న పట్టణానికి చెందిన శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త యర్రంశెట్టి వెంకట రత్నంను మంగళవారం పలువురు అభినందించారు. ఆదివారం విజయవాడలో అవార్డును వెంకట రత్నం శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా రసధుని అధ్యక్షుడు కొట్టి భాస్కరరావు, హరివిల్లు అధ్యక్షుడు వంగా నరసింహారావు, సంస్కార భారతీ జిల్లా అధ్యక్షుడు చేగొండి వి.వి.సత్యనారాయణ మూర్తి, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ మూర్తి తదితరులు వెంకట రత్నంను అభినందించారు.


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ఆరిమిల్లి, టీడీపీ జిల్లా అధ్యక్షులు రామరాజు





అత్తిలి ఎంపీపీ ఎన్నిక ఇక లాంఛనమే

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

అత్తిలి, మే 13(ఆంధ్రజ్యోతి): అత్తిలి ఎంపీపీ స్థానం కూటమి ప్రభుత్వం కైవశం చేసుకోవడం ఇక లాంఛనమే అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నుంచి ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరారు. ఈ మేరకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 19న ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరినట్లు చెప్పారు. మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షులు, ఈడూరు ఎంపీటీసీ సభ్యులు సుంకర నాగేశ్వరరావుతో పాటు ఉనికిలి ఎంపీటీసీ సభ్యులు ముదునూరి దుర్గా భవాని, పాలూరు ఎంపీటీసీ సభ్యులు శిరగడం విష్ణు మూర్తిలు పార్టీలో చేరినట్లు తెలిపారు. గతంలో ఉన్న ఏడుగురు ఎంపీటీసీ సభ్యులతో కలిపి ఇప్పటి వరకూ పది మంది ఎంపీటీసీ సభ్యుల బలం కూటమికి ఉందన్నారు.మరో రెండు రోజుల్లో మరికొందరు ఎంపీటీసీ సభ్యులు కూటమిలో చేరతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్ ఉన్నారు.

